

# చైతన్యరథం

సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు



అమరావతిలో గణతంత్ర వేడుకలకు

## సర్వం సిద్ధం

పాల్గొననున్న గవర్నర్ నజీర్, సీఎం చంద్రబాబు

విద్యుత్ వెలుగులతో విరజిమ్ముతున్న భవనాలు

2

## అనంతలో జల సంరక్షణ చర్యలు భేష్

### మనకీబాత్‌లో ప్రధాని మోదీ ప్రశంసలు

### సీఎం చంద్రబాబు ధన్యవాదాలు



అమరావతి (చైతన్యరథం): ప్రధానమంత్రి నరేంద్రమోదీ తన 130వ 'మన్ కీ బాత్' కార్యక్రమంలో అనంతపురం జిల్లాలో చేప ట్టిన జలసంరక్షణ చర్యలను ప్రశంసించారు. రాయలసీమ ప్రాం తంలో ముఖ్యంగా కరువుకు నిలయంగా భావించే అనంతపురం జిల్లాలో ప్రజలు, ప్రభుత్వం కలిసి చేపట్టిన జలసంరక్షణ చర్యలు జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన నేపథ్యంలో అనంతపురం ప్రజలు నీటి ఎద్దడిని ఎదుర్కోవడానికి స్వచ్ఛందంగా ముందుకు రావడం స్ఫూర్తిదాయకమని ప్రధాని మోదీ కొనియాడారు. ఏపీ ప్రభుత్వ సహకారంతో ఆ ప్రాంతంలో 10కి పైగా పురాతన జలా శయాలను పునరుద్ధరించినట్లు వెల్లడించారు. జలవనరుల సంరక్ష ణతో పాటు ఆయా ప్రాంతాల్లో 7 వేలకు పైగా మొక్కలను నాటి పచ్చదనాన్ని పెంపొందించడాన్ని అభినందించారు.

### సీఎం చంద్రబాబు స్పందన

ప్రధాని ప్రసంగంపై ఎక్స్ వేదికగా సీఎం చంద్రబాబు స్పం దించారు. రాష్ట్ర పురోగతిలో జలసంరక్షణ చర్యలను వివరిం చా రు. ఈ ఏడాది మొదటి 'మన్ కీ బాత్' లోనే అనంతపురం ప్రజల శ్రమను గుర్తించినందుకు ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన 'స్వర్ణ ఆంధ్ర విజన్ - 2047' లోని 10 సూత్రా లలో నీటి భద్రత అత్యంత కీలకమైనదని సీఎం పేర్కొన్నారు. సంప్రదాయ నీటి నిర్వహణ పద్ధతులకు ఆధునిక సాంకేతికతను జోడించి జలవనరులను కాపాడుతున్నామని వివరించారు. ప్రధాని మాటలు ఆంధ్రప్రదేశ్‌లో నీటి భద్రతా మిషన్‌కు మరింత ప్రోత్సా హం కలిగిస్తోందని ఆశాభావం వ్యక్తం చేశారు.

# నిధుల సాధనే లక్ష్యం



- రాష్ట్రాభివృద్ధిలో ఎంపీల భాగస్వామ్యం కీలకం
- బడ్జెట్ వేళ ప్రాజెక్టులకు నిధులు రాబట్టేలా చూడాలి
- ఏపీ అభివృద్ధికి నల్లమలసాగర్, పూర్వోదయ ముఖ్యం
- పొరుగు రాష్ట్రాలతో వివాదాలు అవసరం లేదు
- ప్రస్తావనకు వస్తే గట్టిగా వాదనలు వినిపించాలి
- ఈ సెషన్‌లోనే అమరావతి రాజధానిగా రాజముద్ర
- టీడీపీపీ సమావేశంలో ఎంపీలకు సీఎం చంద్రబాబు నిర్దేశం

ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన తెలుగుదేశం పార్ల మెంటరీ పార్టీ సమావేశం ఆదివారం సీఎం క్యాంపు కార్యాల యంలో జరిగింది. పలు కీలక అంశాలపై ఎంపీలకు దిశా నిర్దేశం చేశారు. రాష్ట్రాభివృద్ధిలో ఎంపీల భాగస్వామ్యం కీలకం. రాష్ట్రంలో చేపట్టే ప్రాజెక్టులకు కేంద్రం నుంచి నిధులు రాబట్టాలని సూచించారు. వెనకబడిన ఉత్తరాంధ్ర-రాయలసీమ ప్రాంతాలకు ప్రత్యేక ప్యాకేజ్, పూర్వోదయ పథకం, పోలవరం-నల్లమల సాగర్... ఈ మూడింటిని ప్రాధాన్యతాంశాలుగా తీసు కోవాలని పేర్కొన్నారు. రాష్ట్రంలో నిర్మించ తలపెట్టిన జల వనరుల ప్రాజెక్టులపై పొరుగు రాష్ట్రాలతో వివాదాలు వద్దం టూనే..నల్లమల సాగర్ వంటి అంశాలు పార్లమెంటులో ప్రస్తా వనకు వస్తే ఏపీ వాదనలు గట్టిగా వినిపించాలని సూచించారు.



## లోకేష్‌కు గ్రాండ్ వెల్‌కమ్


- గన్నవరం విమానాశ్రయంలో ఘనస్వాగతం
- పెద్దఎత్తున తరలివచ్చిన యువత


దావోస్ పర్యటన విజయవంతంగా ముగించుకుని రాష్ట్రానికి చేరుకున్న మంత్రి నారా లోకేష్‌కు యువత ఘనస్వాగతం పలికిం ది. గన్నవరం విమానాశ్రయంలో ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు. యువత ప్లకార్డులు చేతబూని రాష్ట్రానికి పెట్టుబడులు, ఉద్యోగాల కల్పన కోసం చేసిన కృషిని లోకేష్‌ను కొనియాడారు. ప్రతిఒక్కరిని ఆప్యాయంగా పలకరించి వారితో కలిసి లోకేష్ ఫొటోలు దిగారు.




# పద్మ అవార్డులు ప్రకటించిన కేంద్రం

- మురళీమోహన్, రాజేంద్రప్రసాద్‌కు పద్మశ్రీ
- నోరి దత్తాత్రేయుడుకు పద్మభూషణ్
- సీఎం చంద్రబాబు, లోకేష్ అభినందనలు







అమరావతి (చైతన్యరథం): కేంద్ర ప్రభుత్వం 2026కు గాను పద్మ అవార్డులను ప్రకటించింది. 5 మందికి పద్మ విభూషణ్, 13 మందికి పద్మ భూషణ్, 113 మందికి పద్మశ్రీ అవార్డులు గణతంత్ర దినోత్సవం రోజు ఇవ్వనున్నారు. పద్మశ్రీ వచ్చిన వారిలో 13 మంది తెలుగువారు ఉన్నారు. తెలుగురాష్ట్రాల నుంచి సినీ నటులు మురళీమోహన్, రాజేంద్రప్రసాద్‌కు పద్మశ్రీ, నోరి దత్తాత్రేయుడుకు పద్మభూషణ్ వరించింది. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ పద్మ గ్రహీతలకు అభినందనలు తెలిపారు.

సీఎం చంద్రబాబు మాట్లాడుతూ 13 మంది తెలుగు ప్రముఖులకు ప్రతిష్టాత్మకమైన పద్మ పురస్కారాలు రావడం ఆనందాన్ని కలిగించింది. వివిధ రంగాల్లో అవార్డులు పొందిన వారందరికీ నా అభినందనలు. ప్రముఖ క్యాన్సర్ వైద్యుడు నోరి దత్తాత్రేయుడుకు పద్మభూషణ్, యూజీసీ మాజీ చైర్మన్ మామిడాల జగదీశ్ కుమార్‌కు పద్మశ్రీ, ఏపీ, తెలంగాణ రాష్ట్రాల నుంచి పద్మశ్రీ అవార్డు పొందిన సినీనటులు గద్దె బాబూ రాజేంద్రప్రసాద్ (కళలు), మాగంటి మురళీమోహన్ (కళలు), కృష్ణమూర్తి బాల సుబ్రహ్మణియన్ (సైన్స్ అండ్ ఇంజనీరింగ్), పాల్కొండ విజయ్ ఆనంద్‌రెడ్డి (వైద్యం), గరిమెళ్ల బాలకృష్ణ ప్రసాద్ (మరణా నంతరం) (కళలు), డాక్టర్ కుమారస్వామి తంగరాజ్ (సైన్స్), రామారెడ్డి మామిడి (మరణానంతరం) (పశుసంవర్ధక, పాడి పరిశ్రమ), వెంపటి కుటుంబశాస్త్రి (సాహిత్యం), గూడూరు వెంకట్రావు (వైద్యం), దీపికారెడ్డి (నృత్యకారిణి), గడ్డమనుగు చంద్రమౌళి (సైన్స్)లకు శుభాకాంక్షలు. తెలుగు జాతి ఖ్యాతి మరింతగా వెలుగొందాలని, ఈ అవార్డులు అందరికీ స్ఫూర్తి కావాలని ఆకాంక్షించారు.

## అరసవెల్లిలో రథసప్తమి వేడుకలు



- ఆలయానికి పోటెత్తిన భక్త జనసంద్రం
- పట్టువస్త్రాలు సమర్పించిన అచ్చెన్నాయుడు
- తిరుమలలో కన్నుల పండువగా ఉత్సవాలు
- సూర్యప్రభ వాహనంపై మలయప్పస్వామి
- సప్త వాహనాలపై శ్రీవారి దివ్య దర్శనం

చైతన్యరథం

# రాష్ట్రాభివృద్ధిలో ఎంపీల భాగస్వామ్యం కీలకం

- కేంద్ర నిధులతో నియోజకవర్గాలపై దృష్టి పెట్టండి
- బడ్జెట్ వేళ ఏపీ ప్రాజెక్టులకు నిధులు రాబట్టేలా చూడాలి
- ఏపీ ప్రగతిపథానికి నల్లమలసాగర్, పూర్వోదయ ముఖ్యం
- పొరుగు రాష్ట్రాలతో వివాదాలు అవసరం లేదు..
- ప్రస్తావనకు వస్తే గట్టిగా వాదనలు వినిపించాలి
- ఈ సెషన్‌లోనే అమరావతి రాజధానిగా రాజముద్ర
- ఫిబ్రవరిలో కలెక్టర్ల సదస్సులో వర్చువల్‌గా పాల్గొనాలి
- టీడీపీపీ సమావేశంలో ఎంపీలకు సీఎం చంద్రబాబు నిర్దేశం






అమరావతి(చైతన్యరథం): రాష్ట్రాభివృద్ధిలో ఎంపీల భాగస్వా మ్యం కీలకంగా ఉండాలని, మన రాష్ట్రానికి ఇంకేం సాధించవచ్చు నే దానిపై ఆలోచించి నిధులను రాబట్టాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు టీడీపీ ఎంపీలకు దిశానిర్దేశం చేశారు. తమ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో అభివృద్ధికి అవకాశాలు, సమస్యల పరిష్కారాలపై దృష్టి పెట్టాలని సూచించారు. ఆదివారం క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి అధ్యక్షతన టీడీపీపీ సమావేశం జరిగింది. జనవరి 28 నుంచి ఏప్రిల్ 2 వరకు జరిగే పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లో ప్రస్తావించాల్సిన అంశాలు... కేంద్రంతో జరపాల్సిన సంప్రదింపులు వంటి అంశాలపై ఎంపీల కు దిశా నిర్దేశం చేశారు. ఈ సమావేశానికి టీడీపీ లోక్‌సభ, రాజ్యసభ ఎంపీలు, మంత్రి లోకేష్, టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు హాజరయ్యారు. కేంద్రంలోని వివిధ మంత్రిత్వ శాఖలతో సంప్రదింపులు జరపడానికి ఎంపీలకు కొన్ని శాఖలను అప్ప జెప్పామని.. ఆయా శాఖలకు సంబంధించి ఏపీలో జరుగుతున్న కార్యక్రమాలను ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేసుకోవాలని సూచిం చారు. ఈ మేరకు మంత్రులు, సెక్రటరీలతో మాట్లాడాలని తెలిపా రు. కేంద్రంతో సంప్రదింపులు జరపాల్సిన సమయాల్లో ఆయా శాఖలకు సంబంధించి కేంద్రంలో ఉన్న ప్రతినిధులతో మాట్లాడి.. రాష్ట్రానికి మేలు జరిగేలా పనులను, నిధులను సాధించాల్సిన బాధ్యతను ఎంపీలు తీసుకోవాలని చెప్పారు. రాష్ట్ర అంశాలపై అవ గాహన పెంచుకునేందుకు ఫిబ్రవరిలో జరిగే కలెక్టర్ల సదస్సులో ఎంపీలు అందరూ వర్చువల్‌గా పాల్గొనాలని స్పష్టం చేశారు. వెనకబడిన ఉత్తరాంధ్ర-రాయలసీమ ప్రాంతాలకు ప్రత్యేక ప్యాకేజ్, పూర్వోదయ పథకం, పోలవరం-నల్లమల సాగర్... ఈ మూడిం టిని ప్రాధాన్యతాంశాలుగా తీసుకోవాలన్నారు. అలాగే ఏపీ రాజ ధానిగా అమరావతికి చట్టబద్ధత కల్పిస్తూ ఈ సెషన్‌లోనే బిల్లు పెట్టనున్నారని.. దీనిపై కేంద్రంలోని సంబంధిత మంత్రి, అధికాం^ులతో టచ్‌లో ఉండాలని సీఎం సూచించారు. వీటితో పాటు.. ఎన్డీఏ ప్రభుత్వం ఏపీలో ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలు చేప డుతోందనే అంశాలను పార్లమెంటులో వివిధ సందర్భాల్లో ప్రస్తా వించాలని సూచించారు. సభలో టీడీపీకి చెందిన ఎంపీలందరూ మాట్లాడాలని, సమస్యలు ఉత్పన్నమైనా పట్టు వదలకుండా ప్రయ త్నించాలని ముఖ్యమంత్రి సూచించారు.

**వివాదాలు వద్దు... నీళ్లు కావాలి**

కేంద్ర బడ్జెట్ ప్రవేశ పెడుతున్న క్రమంలో ఏపీ ప్రాజెక్టులకు నిధులు కేటాయించేలా చూడాలని ఎంపీలకు సీఎం సూచించారు. పోలవరం ప్రాజెక్టుకు తాజా అంచనాలు ఇచ్చామని సీఎం సమా వేశంలో ప్రస్తావించారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణంతో పాటు... ఆర్ అండ్ ఆర్ పూర్తి చేయాలని... దీనికి సంబంధించి రూ.12,000 కోట్లు ఇంకా కేంద్రం నుంచి రావాలని చెప్పారు. 2027 జూన్‌లో జరిగే గోదావరి పుష్కరాల లోపు పోలవరం నిర్మాణం పూర్తి చేయగలిగితే బాగుంటుంది. రాష్ట్రంలో నిర్మించ తలపెట్టిన జలవనరుల ప్రాజెక్టులపై పొరుగు రాష్ట్రాలతో వివాదా లు అవసరం లేదని తెలిపారు. నల్లమల సాగర్ వంటి అంశాలు పార్లమెంటులో ప్రత్యక్షంగానైనా.. పరోక్షంగానైనా ప్రస్తావనకు వస్తే ఏపీ వాదనలు గట్టిగా వినిపించాలని సూచించారు. తెలంగాణ కాళేశ్వరం నిర్మించి... మంజీరాకు నీళ్లను తరలించినా ఏపీ అభ్యంతరం చెప్పలేదన్న విషయాన్ని కేంద్రానికి అర్థమయ్యేలా చెప్పాలన్నారు. ఇదే సందర్భంలో నల్లమల సాగర్ ప్రాజెక్టుకు అను మతుల విషయంలో తెలంగాణ అభ్యంతరం చెప్పడం కరెక్ట్ కాదనే అంశాన్ని వివరించాలని ఎంపీలకు స్పష్టం చేశారు. ఇక అమరా వతి నిర్మాణ పనులు వేగవంతం అయ్యాయని, రెండో దశ అమ రావతి కూడా ప్రారంభం కానుందని వెల్లడించారు.

**ఎక్కువ నిధులు రాబట్టడమే లక్ష్యం**

పూర్వోదయ ప్రాజెక్టు కింద రూ.40 వేల కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టేలా ప్రణాళికలు రూపొందించామని సీఎం చంద్రబా బు ఎంపీలకు వివరించారు. ఇచ్ఛాపురం నుంచి తడ వరకు నాలుగు లేన్ల రైల్వేట్రాక్ వేసేలా చూడాలని చెప్పారు. ముఖ్యంగా రైల్వే శాఖలో ఎక్కువగా నిధులు ఉంటాయని.. వాటిని పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలని సూచించారు. ఫ్లైఓవర్లు, రోడ్ ఓవర్ బ్రిడ్జిలను రైల్వే శాఖ పెద్దఎత్తున చేపట్టేందుకు సిద్ధంగా ఉందని... పార్లమెంట్ నియోజకవర్గాల్లో అలాంటివి ఏమైనా ఉంటే ఆ పనులను గుర్తించి నిధులను తెచ్చుకుని పనులు చేపట్టా లని సూచించారు. వైద్య రంగంలో ప్రస్తుతం రెండో స్థానంలో ఏపీ ఉందని... పీపీపీ పద్ధతుల్లో ఆస్పత్రుల నిర్మాణం చేపట్టేం దుకు, వీజీఎఫ్ కూడా ఇచ్చేందుకు కేంద్రం సుముఖంగా ఉందని చెప్పారు. దీన్ని ప్రతి ఎంపీ దృష్టిలో పెట్టుకుని దానికి అనుగు ణంగా వ్యవహరించాలని కోరారు. సభలో కానీ... క్షేత్రస్థాయిలో కానీ కూటమి లక్ష్యాలకు విఘాతం కలిగించేలా ఎట్టి పరిస్థి తుల్లోనూ వ్యవహరించవద్దని సీఎం ఆదేశించారు.

**జాతీయ అంశాలపైనా మాట్లాడండి**

విభజన సమస్యలు, జాతీయ రహదారుల విస్తరణ, సాగర మాల ప్రాజెక్టుల్లో చేపడుతున్న పనుల పురోగతిని తెలుసుకోవా లని సూచించారు. కేంద్రం నుంచి ఏ మేరకు నిధులు రాబట్టవచ్చో చూడాలని పేర్కొన్నారు. రాష్ట్రస్థాయి అంశాలే కాకుండా జాతీయ స్థాయిలో ఎన్డీఏ చేపడుతున్న వివిధ కార్యక్రమాలపై అవగాహన పెంచుకోవడంతో పాటు...ప్రతిపక్షాలు బీజేపీపై విమర్శలు చేస్తున్న సమయంలో ధీటుగా సమాధానం చెప్పేందుకు చొరవ చూపాలని సూచించారు. మరోవైపు ఎమ్మెల్యేలతో సమన్వయం చేసుకుని ప్రజా సమస్యల పరిష్కారానికి ఎంపీలు కృషి చేయాలని మంత్రి లోకేష్ సూచించారు. ఎంపీలు కూడా పార్టీ కార్యాలయానికి తరచూ వస్తుండాలని చెప్పారు. అంతర్జాతీయ స్థాయిలో ఆంధ్ర ప్రదేశ్‌లో జరుగుతున్న పారిశ్రామిక అభివృద్ధిపై చర్చ జరుగు తోందని వెల్లడించారు. దావోస్ వరల్డ్ ఎకనమిక్ ఫోరంలో ఈ విషయం స్పష్టంగా కనిపించిందని చెప్పారు. దావోస్‌లో తాను వివిధ సెషన్లలో జాతీయ, అంతర్జాతీయ సంస్థల ప్రతినిధులు, ప్రముఖులతో సమావేశమయ్యాయని.. వారంతా ఇండియా సరైన మార్గంలో వెళుతోందని చెప్పడంతో పాటు ఏపీ అభివృద్ధి గురించి ప్రత్యేకంగా ప్రస్తావించారని లోకేష్ వివరించారు.



## మీ అంకితభావం అందరికీ స్ఫూర్తిదాయకం

**హెచ్‌ఎంకు మంత్రి నారా లోకేష్ అభినందనలు**

అమరావతి(చైతన్యరథం): ప్రకాశం జిల్లా టంగుటూరు మండలం ఆలకూరపాడు జడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపా ధ్యాయుడిగా పనిచేస్తున్న వాకా వెంకటేశ్వరరెడ్డి అద్భుతమైన కృషిని మంత్రి నారా లోకేష్ ప్రశంసించారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా ట్వీట్ పెట్టారు. 'సొంత నిధులతో ప్రభుత్వ పాఠశాలను కార్పొరేటుకు దీటుగా తీర్చిదిద్దిన వెంకటేశ్వరరెడ్డి చొరవ ప్రశం సనీయం.

విద్యార్థులపై ఆయనకు ఉన్న మమకారం, విద్యపై వారికున్న అంకితభావం అందరికీ స్ఫూర్తిదాయకం. దూరప్రాం తాల నుంచి విద్యార్థులు సకాలంలో బడికి వచ్చేందుకు సొంత ఖర్చులతో ఆటోలు, విద్యార్థులకు బస్ పాసులు ఇప్పించారు. అదనపు తరగతి గదులు, మరుగుదొడ్ల నిర్మాణం, మరమ్మతు లు పూర్తి చేసి రంగులు వేయించి జడ్పీ పాఠశాలను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దిన ప్రధానోపాధ్యాయుడు వెంకటేశ్వరరెడ్డి చొరవ ప్రశంసనీయమంటూ ఎక్స్ వేదికగా అభినందించారు.

చైతన్యరథం

# అమరావతిలో గణతంత్ర వేడుకలకు సర్వం సిద్ధం






- **పాల్గొననున్న గవర్నర్ నజీర్, సీఎం చంద్రబాబు**
- **విద్యుత్ వెలుగులతో విరజిమ్ముతున్న భవనాలు**
- **ఏర్పాట్లను పరిశీలించిన అధికారులు**

అమరావతి(చైతన్యరథం): రాష్ట్ర రాజధాని అమరావతిలో మొట్ట మొదటిసారిగా నిర్వహిస్తున్న 77వ గణతంత్ర వేడుకలకు సర్వం సిద్ధం అయింది. ఈ వేడుకలను రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ష్టాత్మకంగా నిర్వహిస్తుంది. సాధారణ పరిపాలన శాఖ ముఖ్య కార్యదర్శి జె.శ్యామలరావు, జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా ఆదివారం ఏర్పాట్లను పరిశీలించారు. సోమవారం ఉదయం 9 గంటలకు రాష్ట్ర గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్ జాతీయ జెండాను ఆవిష్కరించనున్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్, రాష్ట్ర మంత్రులు, ఉన్నత అధికారులు ఇందులో పాల్గొననున్నారు. రాష్ట్ర రాజధాని అమ రావతిలో మొట్ట మొదటిసారిగా నిర్వహిస్తున్న 77వ గణతంత్ర వేడుకలకు జంగారెడ్డి గూడెం ఏఎస్పీ, ఐపీఎస్ అధికారి ఆర్. సుస్మిత పరేడ్ కమాండర్‌గా వ్యవహరిస్తున్నారు. భారత ఆర్మీ, ఆంధ్రప్రదేశ్ 2వ పోలీస్ బెటాలియన్, సీఆర్‌పీఎఫ్, పోలీసు సాయుధ దళాలు, ఆంధ్రప్రదేశ్ 16వ పోలీస్ బెటాలియన్, బాలురు, బాలికల విభాగాల ఎన్‌సీసీ క్యాడెట్స్, రాష్ట్ర సాంఘిక సంక్షేమ గురుకుల సంస్థల విద్యార్థులు, రెడ్ క్రాస్ యువ దళం కంటింజెంట్స్, స్పెషల్ పోలీస్ బ్రాస్ బాండ్, స్పెషల్ పోలీస్ – భారత ఆర్మీ మ్యూజిక్ బాండ్‌లు ఇందులో పాల్గొనున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలపై 22 శాఖలు శకటాలను ప్రదర్శించనున్నాయి. ఏర్పాట్ల పరిశీలనలో జేసీ ఆశుతోష్ శ్రీవాస్తవ, గుంటూరు నగరపాలక సంస్థ కమి షనర్ కె.మయూర్ అశోక్, ప్రోటోకాల్ సంచాలకులు మోహన రావు, రెవెన్యూ డివిజనల్ అధికారి శ్రీనివాసరావు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

### శాసనమండలి, అసెంబ్లీ, సచివాలయం, హైకోర్టుల్లో జెండా ఆవిష్కరణలు

భారత గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని సోమవారం ఉదయం 8 గంటలకు అసెంబ్లీ భవనం ప్రాంగ ణంలో జరిగే వేడుకల్లో శాసన మండలి అధ్యక్షుడు కె.మోషేన్ రాజు పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరిస్తారు. ఉదయం 8.15 గంటలకు రాష్ట్ర అసెంబ్లీ భవనం వద్ద రాష్ట్ర శాసన సభాపతి చింతకాయల అయ్యన్న పాత్రుడు గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరిస్తారు. ఏపీ సచివాలయం మొదటి భవనం వద్ద సోమవారం ఉదయం 7.30 గంటలకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరిస్తారు. నేలపాడు ఉన్నత న్యాయస్థానం వద్ద సోమవారం ఉదయం 10 గంటలకు రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరిస్తారు.

### విద్యుద్దీపాలతో విరజిమ్ముతున్న భవనాలు

గణతంత్ర దినోత్సవ వేడుకలు సందర్భంగా అసెంబ్లీ, సచివాలయ భవనాలను విద్యుత్ దీపాలతో సర్వాంగ సుంద రంగా తీర్చిదిద్దారు. సచివాలయంలోని 5 భవనాలు సహా అసెంబ్లీ భవనాన్ని వివిధ రకాల విద్యుత్ దీపాలతో సర్వాంగ సుందరంగా అలంకరించడంతో రాత్రి సమయంలో విద్యుత్ కాంతులతో మిరుమిట్లు గొలుపుతున్నాయి. ఆయా భవనాలతో పాటు అసెంబ్లీ, సచివాలయం ప్రాంగణాల్లోని రోడ్లకు ఇరు వైపులా రహదారులు, సెంట్రల్ పార్కులో వివిధ రంగులతో కూడిన ప్రత్యేక విద్యుత్ దీపాలను ఏర్పాటు చేయడంతో సచి వాలయ ప్రాంగణమంతా విద్యుత్ వెలుగులతో ఒక పండుగ వాతావరణం నెలకొంది. సచివాలయంలో ముఖ్యమంత్రి కార్యాలయం ఉండే మొదటి భవనాన్ని త్రివర్ణ పతాక వర్ణం ఉట్టిపడేలా ప్రత్యేకంగా విద్యుత్ దీపాలతో సర్వాంగ సుందరంగా అలంకరించారు. అదేవిధంగా సచివాలయ ప్రైవేశ మార్గానికి సమీపంలోని ఐదవ భవనాన్ని, అసెంబ్లీ భవనాన్ని కూడా ఇదే రీతిలో అలంకరించడంతో ఈ భవనాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. గణతంత్ర దినోత్సవ వేడుకలు సందర్భంగా విజయ వాడ లోక్ భవన్, ఉండవల్లి ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయం సహా ప్రకాశం బ్యారేజ్, ఇతర చారిత్రక ప్రాముఖ్యత గల భవనాలు ప్రముఖ కట్టడాలను విద్యుత్ దీపాలతో సర్వాంగ సుందరంగా అలంకరించారు.

### వాహనదారులకు ట్రాఫిక్ డైవర్షన్ సూచనలు

తుళ్లూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని రాయపూడి గ్రామంలో నిర్వహించనున్న రాష్ట్ర స్థాయి గణతంత్ర దినోత్సవ వేడుకలకు హాజరయ్యే వీవీఐపీలు, వీఐపీలు, ఇతర ప్రముఖులు, ప్రజల వాహనాల రాకపోకల కోసం ఈ క్రింది ట్రాఫిక్ మార్గాలను కేటాయించారు.

రూట్ – 1 : VVIP,AA, A1,A2 పాసులు, రైతులు లోటస్ – కరకట్ట మీదుగా – ఎమ్మెస్సార్ ఆశ్రమం – సీడ్ యాక్సెస్ రోడ్ – ఎమ్మెల్యే క్వార్టర్స్ ఎడమవైపు నుంచి వేడుకల మైదానానికి చేరుకోవాలి.

రూట్ – 2: బి1, బి2 పాస్ హోల్డర్స్, రైతులు ఎమ్మెల్యే క్వార్టర్స్ ముందుకు వెళ్లి వెస్ట్ బైపాస్ రోడ్డు నుంచి వేడుకల మైదానములోకి చేరుకోవాలి.

గుంటూరు నుంచి వచ్చు సాధారణ వాహనాలు మురుగన్ హోటల్ సెంటర్ నుంచి వెస్ట్ బైపాస్ మీదుగా వెళ్లి ఈ8 రోడ్డు అండర్ పాస్ – మందడం గ్రామం – వెలగపూడి గ్రామం – మోదుగు లింగాయపాలెం – ఈ 4 – పాతవెలగపూడి రోడ్డు జంక్షన్ నుండి ఈ4 రోడ్ పార్కింగ్ ప్రదేశానికి వెళ్లవలెను.

విజయవాడ వైపు నుంచి వచ్చు సాధారణ వాహనాలు విజయవాడ – ప్రకాశం బ్యారేజ్ – ఉండవల్లి – ఉండవల్లి గుహలు – పెనుమాక – కృష్ణయ్యపాలెం – మందడం – వెలగపూడి – ఈ4 రోడ్డు జంక్షన్ – మోదు లింగాయపాలెం – ఈ4 రోడ్ పార్కింగ్ వెళతారు.

గొల్లపూడి నుంచి వచ్చు సాధారణ వాహనాలు విజయవాడ – వెంకటపాలెం – ఈ8 అండర్ పాస్ – మందడం – వెలగపూడి – ఈ4 జంక్షన్ – మోదులింగాయపాలెం – ఈ4 రోడ్ పార్కింగ్ ప్రదేశానికి వెళతారు.

తుళ్లూరు నుంచి వచ్చు సాధారణ వాహనాలు తుళ్లూరు – ఈ6 వెస్ట్ పార్క్ రోడ్ – హైకోర్టు ఈ ఫోర్ జంక్షన్ నుంచి ఈ4 పార్కింగ్ ప్రదేశానికి వెళతారు.

హైకోర్టు లాయర్స్ వాహనాలు ప్రకాశం బ్యారేజ్ – ఉండవల్లి – ఉండవల్లి కేవ్స్ – పెనుమాక – కృష్ణాయపాలెం – మందడం – వెలగపూడి – ఈ4 రోడ్డు పార్కింగ్ ప్రదేశానికి వెళతారు. అందరూ పోలీస్ వారి సూచనలు గమనించి సహకరించాలని విజ్ఞప్తి చేశారు.









చైతన్యరథం






# లోకేష్‌కు గ్రాండ్ వెల్‌కమ్

- దావోస్ పర్యటన ముగించుకుని ఏపీకి రాక
- గన్నవరం విమానాశ్రయంలో ఘనస్వాగతం
- పెద్దఎత్తున తరలివచ్చిన యువత, నాయకులు


విజయవాడ(చైతన్యరథం): దావోస్ పర్యటన విజయవంతంగా ముగించుకుని రాష్ట్రానికి చేరుకున్న మంత్రి నారా లోకేష్‌కు యువత ఘనస్వాగతం పలికింది. ముందుగా గన్నవరం విమానాశ్ర యానికి చేరుకున్న లోకేష్‌కు టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీని వాసరావు, టీడీపీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. విమానాశ్రయానికి పెద్దఎత్తున చేరుకున్న యువత ప్లకార్డులు చేతబూని ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్రానికి పెట్టుబడులు, ఉద్యోగాల కల్పన కోసం చేసిన కృషిని కొనియాడా రు. ప్రతిఒక్కరిని ఆప్యాయంగా పలకరించి వారితో కలిసి లోకేష్ ఫొటోలు దిగారు. పార్టీ కార్యకర్తల నుంచి అర్జీలు స్వీకరించారు.




































# అరసవెల్లిలో రథసప్తమి వేడుకలు

- దర్శించుకున్న మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు
- పర్వదినం ఆదివారం రావడం అదృష్టమని వ్యాఖ్య
- ప్రభుత్వం తరపున సూర్య భగవానుడిని పట్టువస్త్రాలు
- పాల్గొన్న కేంద్రమంత్రి రామ్మోహన్, హోంమంత్రి అనిత
- హాజరైన సంగీత దర్శకుడు తమన్, హీరో ఆది
- భక్తులతో కిటకిటలాడిన ఆలయ ప్రాంగణం



శ్రీకాకుళం(చైతన్యరథం): అరసవల్లిలో కొలువు తీరిన ప్రత్యక్ష నారాయణుడు సూర్య భగవానుడిని ఆదివారం మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు దంపతులు దర్శించుకుని రాష్ట్ర ప్రభుత్వం తరపు న స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. వారితో పాటు స్వామి వారిని కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడు, హోంమంత్రి వంగలపూడి అనిత, ప్రముఖ సంగీత దర్శకుడు ఎస్ఎస్ తమన్, సినీ హీరో ఆది దర్శించుకున్నారు. అరసవల్లిలో రెండురోజులుగా రథ సప్తమి వేడుకలు జరుగుతున్నాయి. అరసవల్లి సూర్యనారా యణ స్వామి జయంతి ఉత్సవాలకు వారు అంకురార్పణ చేశారు. ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ భక్తులతో పూజలందుకుంటున్న ఏకైక సూర్య దేవాలయం అరసవల్లి.. రెండురోజులుగా రథ సప్తమి వేడుకలు బ్రహ్మాండంగా జరుగుతు న్నాయి..నభూతోన భవిష్యత్ అన్న విధంగా రథసప్తమి శోభాయా త్ర జరిగిందని ప్రశంసించారు. రథసప్తమిని రాష్ట్ర పండగ చేయా లని కోరిన వెంటనే సీఎం చంద్రబాబు సానుకూలంగా స్పందిం చారు. ఆ వెంటనే ఈ పండగను రాష్ట్ర పండగగా సీఎం చంద్రబా బు ప్రకటించారని గుర్తు చేశారు. రథసప్తమి కోసం అరసవల్లిలో గత నెలరోజులుగా అద్భుత ఏర్పాట్లు చేశామని వివరించారు. ఆదివారం రథసప్తమి రావడం అదృష్టమని అభివర్ణించారు. స్వామివారి దర్శనం కోసం 2 లక్షల మంది పైనే భక్తులు వస్తారని అంచనా వేశాం. ప్రత్యేక దర్శనం కంటే.. సాధారణ భక్తులే త్వర గా దర్శనం చేసుకుంటారని వివరించారు. దేవాలయం వరకు వృద్ధుల కోసం ఉచిత బస్సులు ఏర్పాట్లు చేశామని వివరించారు. అలాగే మజ్జిగ.. మంచినీటిని అందించే సౌకర్యాన్ని భక్తులకు కల్పించినట్లు చెప్పారు. ఎమ్మెల్యే గొండు శంకర్ మాట్లాడుతూ రథసప్తమి ఉత్సవాలను వైభవంగా జరుపుతున్నట్టు తెలిపారు. సామాన్యమైన భక్తులకు వీలైనంత త్వరగా స్వామివారి దర్శనం కల్పించడమే తమ లక్ష్య మని వెల్లడించారు.

### నిజరూప దర్శనంలో స్వామి వారు

మరో వైపు రథసప్తమి సందర్భంగా అరసవల్లి ఆలయానికి భక్తులు పోటెత్తారు. ఇప్పటికే భక్తులతో క్యూ కాంప్లెక్స్‌లు అన్ని కిక్కిరిసిపోయాయి. అర్ధరాత్రి 12 నుంచి ఉదయం 6 గంటల వరకు స్వామి వారికి క్షీరాభిషేకం నిర్వహించారు. ఆదివారం ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం వరకు స్వామి వారి నిజరూప దర్శనంలో భక్తులకు దర్శనమిచ్చారు.




## తిరుమలలో రథసప్తమి వేడుకలు

- సూర్యప్రభ వాహనంపై మలయప్పస్వామి
- సప్త వాహనాలపై శ్రీవారి దివ్య దర్శనం

తిరుమల (చైతన్యరథం): తిరుమల శ్రీవెంకటేశ్వర స్వామి వారి సన్నిధిలో సూర్య జయంతి రథసప్తమి వేడుకలు ఘనంగా జరి గాయి. ఈ పవిత్ర దినాన్ని పురస్కరించుకుని మలయప్ప స్వామి వారు (కోనేటిరాయుడు) ఏడు విభిన్న వాహనాలపై (సప్త వాహన సేవలు) తిరుమాడ వీధుల్లో ఊరేగి భక్తులకు దివ్య దర్శనం అం దించారు. ఇది ఒక చిన్న బ్రహ్మోత్సవంలా జరిగే అపురూప సందర్భం. స్వామి వారి దర్శనం కోసం నిన్న సాయంత్రం నుంచే భక్తులు మాడ వీధుల్లోని గ్యాలరీల్లో వేచి ఉన్నారు. టీటీడీ అధి కారులు భక్తులకు అన్నప్రసాదం, పానీయాలు పంపిణీ చేశారు. గ్యాలరీలు భక్తులతో కిటకిటలాడాయి. ఈ ఉదయం 5:30 గంట లకు సూర్యప్రభ వాహన సేవతో స్వామి వారి సేవలు ప్రారం భమయ్యాయి. సూర్యోదయ సమయంలో సూర్యప్రభపై శ్రీవారిని దర్శించడం భక్తులకు అద్భుత అనుభూతిని కలిగించింది. తర్వాత చిన్నశేష వాహనం, గరుడ వాహనం, హంస వాహనం, ఆశ్వ వాహనం, గజ వాహనం వంటి వాహనాలపై స్వామి వారు ఊరే గారు. రాత్రి 8:00 గంటలకు చంద్ర ప్రభ వాహన సేవతో వాహన సేవలు ముగిశాయి. సూర్య భగవానుడు తన రథంతో ఉత్తరాయణ ప్రయాణం ప్రారంభించే రోజుగా పరిగణించబడు తుంది. తిరుమలలో శ్రీవారిని సూర్యప్రభ వాహనంపై దర్శించడం ద్వారా ఆరోగ్యం, సంపద, ప్రకాశం, పాప నివారణ వంటి ఫలితాలు లభిస్తాయని భక్తుల నమ్మకం. టీటీడీ సిబ్బంది భక్తుల భద్రత, ఆరోగ్యం, అన్నప్రసాద వితరణ వంటి ఏర్పాట్లను పూర్తి చేసి భక్తులకు సౌకర్యవంతమైన వాతావరణం కల్పించారు.

## అభివృద్ధిని అడ్డుకుంటామంటే సహించేది లేదు

- వైసీపీ ఐదేళ్ల పాలనంతా దోపిడీ, దుర్మార్గాలే
- కన్ను పడితే కబ్జా చేసిన ఘనత జగన్‌రెడ్డిదే
- పేదల బియ్యం బొక్కేసిన పేర్నికి చంద్రబాబు గురించి మాట్లాడే అర్హత లేదు
- ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర వార్నింగ్



విజయవాడ(చైతన్యరథం): రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి ని చూసి వైసీపీ నేతలకు మతి భ్రమించి పిచ్చి పిచ్చిగా వాగుతు న్నారని గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర ధ్వజమెత్తారు. విజయవాడలోని క్యాంపు కార్యాలయం లో మీడియాతో మాట్లాడుతూ గత ఐదేళ్లు వైసీపీ నేతలు, జగన్‌రెడ్డి రాష్ట్రాన్ని సర్వ నాశనం చేశారు. రెవెన్యూ వ్యవస్థ మొత్తాన్ని అవస్థల మయం చేశారు. రెవెన్యూ రికార్డులు తగు లబెట్టేశారు. అలాంటి వాళ్లు నేడు టీడీపీ గురించి, చంద్రబాబు, నారా లోకేశ్ గురించి మాట్లాడుతున్నారు. ప్రజల కోసం పని చేసే ప్రభుత్వంపై అడ్డగోలుగా మాట్లాడడం వైసీపీ నేతలకు అల వాటుగా మారిపోయింది. గతంలో రీ సర్వే పేరుతో భూములు కొల్లగొట్టేందుకు జగన్‌రెడ్డి ప్రయత్నించాడు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ తీసుకొచ్చి భూ రికార్డులన్నింటినీ ట్యాంపర్ చేసేందుకు యత్నించాడు. సర్వే రాళ్లపై తన బొమ్మ వేసు కోవడానికి ఏకం గా రూ.700 కోట్ల ప్రజాధనాన్ని దోచుకున్నాడు. తాత ముత్తాతల నుంచి వచ్చిన ఆస్తిపై జగన్‌రెడ్డి బొమ్మలు వేసుకునే హక్కు ఎవడిచ్చారు? అని ప్రశ్నించారు. గత ఐదేళ్లు కన్ను పడితే ప్రభుత్వ భూమి అని, కాలు పెడితే 22ఏ అని ప్రజల భూముల్ని కబ్జా చేయడం నిజం కాదా? కలెక్టర్లను, రెవెన్యూ అధికారులను బెదిరించి భూ దోపిడీ చేయడం నిజం కాదా? బలహీన వర్గాల కు చెందిన వ్యక్తి, మూడు సార్లు ఎమ్మెల్యేగా ప్రజా జీవితంలో ఉంటూ.. ప్రజల కోసం పని చేస్తుంటే అతన్ని అవమానించేలా మాట్లాడ్డానికి సిగ్గుందా? బలహీనవర్గాలకు చెందిన వ్యక్తికి రెవెన్యూ శాఖ ఇవ్వడం కంటగింపుగా ఉందా పేర్ని నానీ? గత ఐదేళ్లు తెలుగు దేశం పార్టీ నుంచి ఎమ్మెల్యేలుగా గెలిచిన వారిని బెదిరించారు. అనగానిని కూడా లాక్కునే ప్రయత్నం చేసినా.. అతను లొంగలేదనే కక్షతో నిందలేస్తున్నారని మండిపడ్డారు. రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్ గురించి మాట్లాడేందుకు ఏం అర్హత ఉందని ప్రశ్నించారు. రెవెన్యూ అధికారులు రోడ్డున పడడ్డానికి కారణం పేర్ని నాని కాదా? స్ట్రీట్ ఫీల్డ్ పేరుతో దొంగ పట్టాలిచ్చి భూములు కాసులు దండుకున్న నీచుడు పేర్ని నాని. పేదల బియ్యాన్ని పందికొక్కులా బొక్కేసి, నేను డబ్బులు కట్టే స్తానని డ్రామాలాడిన దొంగ పేర్ని నాని. బొక్కేసి డబ్బులు కట్టేస్తామంటే దొర అయిపోవని గుర్తుంచుకోవాలని హితవు పలికారు. మీరు చేసే ప్రతి వ్యాఖ్య కౌంట్ చేస్తున్నాం. ప్రతి అరా చకం లెక్కబెడుతున్నాం. రాష్ట్రం కోసం, రాష్ట్ర యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడం కోసం చంద్రబాబు మైనస్ 6 డిగ్రీల చలిలో దావోస్‌లో పర్యటించారు. రాష్ట్రానికి పెట్టుబడులు తీసు కొస్తున్నారు. అనేక సంస్కరణలతో ప్రజా పాలన అందిస్తుంటే.. చంద్రబాబుపై విమర్శలు చేయడానికి సిగ్గుండాలి. ఆయన కాలి గోటికి కూడా పేర్ని నాని సరిపోడని గుర్తుంచుకోవాలని హితవు పలికారు. ఆనాడు బందరుకు పోర్టు అక్కర్లేదని సంతకం పెట్టిన వ్యక్తి పేర్ని నాని. ఏ ఎండకు ఆ గొడుగు పట్టే వ్యక్తి పేర్ని నాని.. పోర్టు పనులు స్టార్ట్ చేయకపోతే రాజకీయ సన్యాసం చేస్తానని చెప్పి తప్పించుకు తిరిగి ఎన్నికల్లో పోటీ చేస్తే డిపాజిట్లు కూడా కష్టమేనన్న భయంతో పారిపోయాడు. కల్తీ మద్యంతో ప్రజల ప్రాణాలు తీసిన జోగి రమేష్.. బెయిల్‌పై బయటకొచ్చి ఏదో ఉద్ధరించినట్లు ర్యాలీ చేస్తున్నాడు. తప్పు చేశాననే కనీస ఆలో చన లేకపోవడం సిగ్గుచేటు. అభివృద్ధికి సహకరించకపోగా.. అడ్డుకుంటాం.. అరాచకాలు సృష్టిస్తామంటే ఊరుకునేది లేదు. ప్రభుత్వంపై, ముఖ్యమంత్రిపై అవాకులు చెవాకులు

## ప్రజాస్వామ్యానికి ఓటుహక్కు బలమైన పునాది

- హక్కు మాత్రమే కాదు..ప్రతిపౌరుడి బాధ్యత
- ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్



విజయవాడ(చైతన్యరథం): ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, అర్హత కలిగిన ప్రతి పౌరుడు తప్పనిసరిగా ఓటరుగా నమోదు చేసుకుని ఓటు హక్కును వినియోగించుకోవాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కే.విజయా నంద్ తెలిపారు. స్థానిక తుమ్మలపల్లి కళాక్షేత్రంలో 16వ జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రతి సంవత్సరం జనవరి 25న జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని జరుపుకుంటా మన్నా రు. భారత ఎన్నికల సంఘం 1950, జనవరి 25న స్థాపించబడిన ప్రకారం ఈ రోజున నిర్వహిస్తామన్నారు. ఓటింగ్ ప్రక్రియలో పౌరుల భాగస్వామ్యాన్ని పెంచడం, ముఖ్యంగా యువ ఓటర్లను ప్రోత్సహించడం..వారి హక్కులు, బాధ్యతలపై అవగాహన కల్పిం చడం ఈ దినోత్సవ ప్రధాన ఉద్దేశమన్నారు. ఈ ఏడాది "నా భారత్ - నా ఓటు" థీమ్‌తో అవగాహనా కార్యక్రమాలు నిర్వ హిస్తున్నామని వివరించారు. ఓటు వేయడం కేవలం ఒక హక్కు మాత్రమే కాదు...ప్రతి పౌరుడి బాధ్యత అని అన్నారు. ప్రతి ఓటు ప్రజాస్వామ్య భారత నిర్మాణానికి బలమైన పునాది వేస్తుందన్నారు. భారతదేశం ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమని, దీని బలం పౌరుల భాగస్వామ్యంలోనే ఉందన్నారు. 18 ఏళ్లు నిండిన అర్హులైన ప్రతి పౌరుడిని ఓటరుగా నమోదు చేసి, వారికి ఓటరు గుర్తింపు కార్డులు అందించేందుకు ఎన్నికల సంఘం నిరంతరం కృషి చేస్తోందన్నారు. ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయడంలో ఓటు కీలకపాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. స్వేచ్ఛాయుత, నిష్పక్ష పాత ఎన్నికల నిర్వహణకు ఎన్నికల సంఘం కట్టుబడి ఉందని తెలిపారు. ముఖ్యంగా యువత ఓటరు నమోదు ప్రక్రియపై అవగాహన పెంచుకుని ఎన్నికల్లో చురుగ్గా పాల్గొనాలని పిలుపు నిచ్చారు. తొలుత భారత ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ వర్చువల్‌గా తన సందేశాన్ని అందించారు. ఓటరుగా నూతనంగా నమోదు చేసుకున్న నలుగురు ఓటర్లకు ఎపిక్ కార్డులు అందజేశారు. అనంతరం విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. తదనంతరం బెస్ట్ ఎలక్షన్ జిల్లా అవార్డు-2025కు గత ఎన్నికల నిర్వహణలో జిల్లా కలెక్టర్లుగా పనిచేసిన వారికి ఉత్తమ అవార్డులు, ఉత్తమ ఎన్నికల నిర్వహణ, ఎన్‌రోల్‌మెంట్ పెంచడంలో కృషి చేసిన జిల్లా కలెక్టర్లకు అవార్డులను అందించారు. ఈ కార్యక్ర మంలో చీఫ్ ఎలక్టోరల్ అధికారి వివేక్ యాదవ్, మాజీ ఎన్నికల కమిషనర్ నిమ్మగడ్డ రమేష్‌కుమార్, ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్, జిల్లా ఎలక్టోరల్ అధికారి జి.లక్ష్మీశ, ఎన్నికల విభాగం అధికారులు, విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

# గురుద్వారాను సందర్శించిన పవన్‌కళ్యాణ్

**మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడ్నవిస్‌తో కలిసి దర్శనం**

**గురుగోవింద్ సింగ్ సాయిబా సమాధి వద్ద ప్రార్థనలు**

**అతిథి హోదాలో స్వాగతం పలికిన రాష్ట్ర ప్రభుత్వం**



మహారాష్ట్ర: ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ ఆదివారం మహారాష్ట్ర నాందేడ్‌లోని తఖ్త్ సచ్ కండ్ గురుద్వారాను ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవిస్‌తో కలసి సందర్శించారు. సిక్కుల 10వ మత గురువు గురుగోవింద్ సింగ్ సాయిబా వారి సమాధి మందిరాన్ని దర్శించుకున్నారు. సిక్కుల ఐదు అత్యున్నత పీఠాల్లో ఒకటి అయిన గురుద్వారా హజూర్ సాహిబాలో నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. గురు తేగ్ బహదూర్ సింగ్ 350వ షాహిదీ సమాగమంలో పాల్గొనేందుకు నాందేడ్ వచ్చిన పవన్ మధ్యాహ్న సమయంలో సచ్ ఖండ్ గురు ద్వారాను సందర్శించారు. ఆయనకు గురుద్వారా చైర్మన్ డాక్టర్ విజయ్ సత్పాల్ సింగ్ ఆధ్వర్యంలో సాదరంగా స్వాగ తం పలికారు. గురుద్వారా ప్రముఖుల చేతులమీదుగా పవన్‌కు సంప్రదాయ సిక్కు తలపాగాను ధరించారు. అనంతరం మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఫడ్నవిస్‌తో కలసి గురుద్వారాలో ప్రవేశించారు. ప్రధాన మందిరంలో గురుగోవింద్ సింగ్ సాయిబాకు ప్రార్థనలు చేశారు. చాదర్‌ను సమర్పించి నమస్కరించారు. అనంతరం గురుద్వారా గ్రంథీలు పవిత్ర వస్త్రాన్ని వారికి వేసి ఆశీర్వదించారు. అనంతరం సమాధి మందిరం లోపల భాగంలో ప్రదక్షిణ ముగించుకుని వెలుపలికి వచ్చారు. గురుద్వారా ఎదుట అత్యంత పవిత్ర స్థలంగా సిక్కు సోదరులు పూజించే నిషాన్ సాహిబ్ వద్ద ఏర్పాటు చేసిన ధ్వజానికి మొక్కారు. దర్శనం అనంతరం మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవిస్‌తో కలసి గురుద్వారా ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఎలక్ట్రానిక్ డొనేషన్ మెషీన్‌ను ప్రారంభించారు. అంతకు ముందు మొదటిసారి సచ్ కండ్ గురుద్వారాకు వచ్చిన పవన్‌కు చైర్మన్ ఆధ్వర్యంలో సిక్కు మత పెద్దలు ఘనంగా సత్కరించారు. గురుద్వారా జ్ఞాపికను, సిక్కులు ధరించే పవిత్ర ఆయుధం కిర్పాన్‌ను బహూకరించారు.

**గురు తేగ్ బహదూర్ సింగ్ స్ఫూర్తిని త్యాగం స్ఫూర్తిదాయకం**

గురుద్వారా సందర్శన అనంతరం పవన్‌కళ్యాణ్ మీడియాతో మాట్లాడుతూ గురు తేగ్ బహదూర్ సింగ్ దేశం మొత్తానికి స్ఫూర్తిని నింపారు. ఆయన త్యాగం భవిష్యత్ తరాలకు స్ఫూర్తిని నింపుతుంది. అలాంటి గురువు షాహిదీ సమాగమంలో పాల్గొనడం గొప్ప గౌరవంగా భావిస్తున్నట్టు తెలిపారు.

**అతిథి హోదాలో స్వాగతం**

ప్రముఖ సిక్కు గురువు గురు తేగ్ బహదూర్ సింగ్ 350వ ఆత్మార్పణ దినోత్సవం వేడుకల్లో పాల్గొనేందుకు ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ ఆదివారం నాందేడ్ చేరుకున్నారు. ప్రభుత్వ అతిథిగా మహారాష్ట్ర సర్కార్ స్వాగతం పలి కింది. నాందేడ్ గురు గోవింద్‌సింగ్ విమానాశ్రయంలో మహా రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, రాజ్యసభ సభ్యులు అశోక్ చవాన్, ఆయన కుమార్తె భోకార్ ఎమ్మెల్యే శ్రీజయ చవాన్, శాసన మండలి సభ్యులు రాజార్ కర్, నాందేడ్ జిల్లా కలెక్టర్ రాహుల్ ఖరడ్లే తదితరులు ఘనంగా స్వాగతం పలికారు. బస దగ్గర నాందేడ్ జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి అజిత్ సావే, రాజ్యసభ సభ్యులు అజిత్ గోప్ చడే, ఆర్‌ఎస్‌ఎస్ ప్రముఖులు రాజేంద్ర కోడగే తది తరులు స్వాగతించారు.

**పవన్‌ను కలిసిన అటవీ, పర్యావరణ మంత్రి**

ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్‌ను ఢిల్లీ అటవీ పర్యావరణ మరియు పరిశ్రమల శాఖ మంత్రి సర్దార్ మంజిందర్ సింగ్ సిర్సా మర్యాదపూర్వకంగా కలిశారు. ఆదివారం మహారాష్ట్రలోని నాందేడ్‌లో జరిగిన ఈ భేటీలో పలు అంశాలపై చర్చించారు.

# జగన్ భూ దోపిడీకి పాల్పడ్డారు

**ఆయన కంటే పెద్ద చోర్ ఎవ్వరూ లేరు - మంత్రి డోలా బాలవీరాంజనేయస్వామి**

విశాఖపట్నం(చైతన్యరథం): వైసీపీ అధినేత జగన్‌రెడ్డిపై మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గత వైసీపీ ప్రభుత్వం ఏపీలో విధ్వంసం మాత్రమే చేసిందని ధ్వజమెత్తారు. జగన్ హయాంలో విశాఖలో భూములు దోచుకు న్నారని విమర్శించారు. అందుకే ప్రజలు జగన్‌ను భరించలేక ఇంటికి పంపించారని ఎద్దేవా చేశారు. తెలుగుదేశం పార్టీ విశాఖ పట్నం జిల్లా కార్యాలయంలో పార్లమెంట్ కార్యవర్గం ప్రమాణ స్వీకారం ఆదివారం జరిగింది. విశాఖ పార్లమెంట్ టీడీపీ అధ్యక్షుడిగా చోడే వెంకట పట్టాభిరామ్, ప్రధాన కార్యదర్శిగా లోడగల కృష్ణ ప్రమాణస్వీకారం చేశారు. ముఖ్యఅతిథిగా మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి, టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ఉమ్మడి విశాఖ జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు. కార్యకర్తలు హాజరయ్యారు. అనం తరం మంత్రి మాట్లాడారు. ఏపీలో ఇదే అభివృద్ధి



కొనసాగలంటే 2029 ఎన్నికల్లోనూ కూటమి అధికారంలోకి రావాల్సిన అవస రం ఉందని చెప్పుకొచ్చారు. జగన్ కంటే పెద్ద చోర్ ఎవ్వరూ లేరని హితవుపలికారు. తండ్రిని అడ్డం పెట్టుకుని దోచుకు న్నారని ఆరో పించారు. చెల్లి అస్తిని కొట్టేయలని చూశారని దెప్పిపొడిచారు. కుటుంబ సభ్యులకు న్యాయం చేయలేని వ్యక్తి జగన్ అని మంత్రి మండిపడ్డారు. గతంలో చంద్రబాబు విశాఖకు వస్తే ఎయిర్ పోర్టులోనే అడ్డుకుని ఇబ్బందులు పెట్టరని గుర్తు చేశారు. గతంలో విశాఖకు వస్తే పవన్ కల్యాణ్‌ను కూడా హోటల్ గదికే పరిమితం చేశారంటూ మంత్రి డోలా మండిపడ్డారు. తాము అలా కాదని.. రాజ్యాంగాన్ని గౌరవిస్తున్నామని.. ప్రజాస్వామ్యబద్ధంగా ముందు కు వెళ్తున్నామని ఆయన స్పష్టం చేశారు.

**జగన్ అనేక ఇబ్బందులు పెట్టారు..**

యువనేత నారా లోకేశ్ చేపట్టిన యువగళం పాదయాత్ర సమయంలోనూ జగన్ అనేక ఇబ్బందులు పెట్టారని మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి దుయ్యబట్టారు. తాము చట్ట ప్రకారం ముందుకు వెళ్తున్నామని..ఎవరినీ ఇబ్బంది పెట్టడం లేదని చెప్పు కొచ్చారు. విశాఖ అంటే సీఎం చంద్రబాబుకు ప్రత్యేకమైన అభిమానమని చెప్పుకొచ్చారు. విశాఖ గ్లోబల్ సిటీగా ఎదుగు తుందని పేర్కొన్నారు.

## ఆగిరిపల్లి ఆలయంలో రథసప్తమి వేడుకలు

**పట్టువస్త్రాలు సమర్పించిన మంత్రి పార్థసారథి**



ఏలూరు(చైతన్యరథం): జిల్లాలోని ఆగిరిపల్లి వ్యాఘ్ర లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో రథసప్తమి వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. మంత్రి కొలుసు పార్థసారథి స్వామివారికి సాంప్రదాయబద్ధంగా పట్టు వస్త్రాలు సమర్పించారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. త్వరలోనే రూ.15 కోట్లతో లక్ష్మీనరసింహస్వామి వారి ఆలయాన్ని అభివృద్ధి చేస్తా మని వెల్లడించారు. రథసప్తమి సందర్భంగా ఆలయంలో అన్న దాన కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో పాల్గొని భక్తులకు భోజనం వడ్డించారు. అంగరంగ వైభవంగా, కన్నుల పండుగగా రథోత్సవ వేడుకలు జరిగాయి.

# రాష్ట్రాన్ని నాలెడ్జి హబ్‌గా తీర్చిదిద్దుతాం

**- యువతకు స్థానికంగానే ఉద్యోగ ఉపాధి అవకాశాలు**

**- వచ్చే ఏడాది నాటికి బందరు పోర్టు పూర్తి చేస్తాం**

**- గనులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర**

**- 'ఒత్తిడి నుంచి విజయం వైపు' కార్యక్రమానికి హాజరు**




మచిలీపట్నం(చైతన్యరథం): విద్యార్థులకు ఒత్తిడి లేని చదువులు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నిస్తోందని గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. మచిలీపట్నం గోల్డ్ కన్వెన్షన్‌లో కొల్లు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఒత్తిడి నుంచి విజయం వైపు కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో పదో తరగతి విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. పదో తరగతి పరీక్షల నేపథ్యంలో ఒత్తిడిని జయించడం, ఉత్తీర్ణత సాధించడంతో పాటుగా మెరుగైన ఫలితాలు సాధించడం, పదో తరగతి తర్వాత ఉన్న ఉన్నత విద్య అవకాశాల గురించి నిపుణులతో శిక్షణ ఇచ్చారు. అవసరమైన మెటీరియల్ కూడా అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రాన్ని నాలెడ్జి హబ్‌గా మార్చేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తోంది. మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రిగా నారా లోకేశ్ బాధ్యతలు స్వీకరించిన రోజు నుంచి విద్యా వ్యవస్థలో సమూల మార్పులకు శ్రీకారం చుట్టారు. విద్యా వ్యవస్థను రాజకీయాలకు దూరంగా ఉంచడంతో పాటుగా.. మధ్యాహ్న భోజనంలో సన్నబియ్యం ప్రవేశపెట్టాం. పేరెంట్ టీచర్ మీటింగ్స్ ద్వారా విద్యార్థుల సమస్యలను పరిష్కరించడం, వారిలో ఉన్న నైపుణ్యాలను వెలికి తీయడం చేశాం. మన రాష్ట్రంలోని మానవ వనరుల్ని దేశానికి ఆదర్శంగా తీర్చిదిద్దేలా స్కిల్ డెవలప్‌మెంట్ కోసం సన్నాహాలు చేపట్టాం. దేశ విదేశాల్లో పర్యటించి ఏపీకి పెట్టుబ డులు తీసుకొస్తున్నారు. ఎక్కడెక్కడకు వెళ్లి చదువుకున్నా.. ఉద్యోగ ఉపాధి అవకాశాల కోసం తిరిగి స్వస్థలాలకు వచ్చే విధంగా సన్నాహా లు చేస్తున్నాం. వచ్చే ఏడాదికి బందరు పోర్టును పూర్తి చేయడం ద్వారా మన బందరు ఖ్యాతిని ప్రపంచ వ్యాప్తం చేయబోతున్నాం. మరిన్ని కంపెనీలను కూడా బందరులో ఏర్పాటు చేయడం ద్వారా స్థానికంగా యువతకు ఉపాధి కల్పించేలా ఏర్పాట్లు చేస్తున్నాను. ప్రతి ఇంటికీ ఒక పారిశ్రామికవేత్త ఉండాలనే లక్ష్యంతో పాలన సాగిస్తున్నాం. ఆ దిశగా యువతకు అవకావాలు కల్పిస్తున్నాం. విద్యార్థి దశ నుండే పారిశ్రామిక రంగంలో స్థిరపడేందుకు ఉన్న అవకాశాలను శోధించాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు.

## 17న ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ

**ఆరోగ్య, కుటుంబ సంక్షేమ కమిషనర్ వీరపాండియన్**



అమరావతి (చైతన్యరథం): వచ్చే నెల 17వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా 21వ 'జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం' జరగనుంది. ఏడాది నుంచి 19 ఏళ్ల లోపు ఉన్న రాష్ట్రంలోని 1,11,63,762 మందికి అల్బెండజోల్ మాత్రలను ఉచితంగా ఇవ్వాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ వీరపాండియన్ తెలిపారు. ఏడాది నుంచి ఐదేళ్లలోపు పిల్లలు రాష్ట్రంలో 23,09,699 మంది ఉన్నారని తెలిపారు. మిగిలిన వారు ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో, కళాశాలల్లో చదువుతున్న వారు, కొందరు బడి బయట ఉన్నారని తెలిపారు. వీరందరికీ మాత్రల పంపిణీ కార్యక్రమాన్ని మహిళా, శిశు సంక్షేమ, ఇతర శాఖల సమన్వయంతో నిర్వహించబోతున్నామని తెలిపారు. మాత్రల పంపిణీపై ఏఎన్ఎంలు, ఆశా, అంగన్వాడీ సిబ్బందికి శిక్షణ ఇచ్చినట్లు ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ ప్రోగ్రాం ఆఫీసర్ ప్రశాంత్ తెలిపారు. వయసుల వారిగా మాత్రల పంపిణీపై విధివిధానాలు రూపొందించి, జిల్లాలకు పంపించినట్టు తెలిపారు. ప్రతి ఏడాది రెండుసార్లు మాత్రల పంపిణీ కార్యక్ర మాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు.

చైతన్యరథం

# వైసీపీ సైకో పాలన రాష్ట్రాన్ని చీకట్లోకి నెట్టింది

## చంద్రబాబు నాయకత్వంతో మళ్లీ వెలుగుల బాట - రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి

విజయవాడ(చైతన్యరథం): వైసీపీ సైకో పాలన రాష్ట్రాన్ని చీకట్లోకి నెట్టిందని మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి ధ్వజమెత్తా రు. కూటమి ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలను కూడా క్రెడిట్ జగన్ కావాలని కోరుకోవడం వైసీపీ నాయకుల దివాళా కోరుతనానికి నిదర్శనమని మండిపడ్డారు. చంద్రబాబు నాయక త్వంతో మళ్లీ వెలుగుల బాట పడుతుందని వ్యాఖ్యానించారు. స్త్రీ శక్తి (ఉచిత బస్సు) పథకం, ఉచిత ఇసుక, డీఎస్సీ ద్వారా ఉద్యోగ కల్పన, అన్న క్యాంటీన్ల పునరుద్ధరణ, పింఛన్ల పెంపు, యువతకు స్కిల్ డెవలప్‌మెంట్, రాష్ట్రానికి పెట్టుబడుల ఆకర్షణ, గూగుల్, కాగ్నిజెంట్ వంటి అంతర్జాతీయ సంస్థల స్థాపన ఇవన్నీ కూటమి ప్రభుత్వమే చేసిన ఘనతలని పేర్కొన్నారు. సర్వేల పేరుతో, పుస్తకాల పేరుతో రూ.700 కోట్ల ప్రజాధనాన్ని వృథా చేసి భూమి హక్కు పత్రాలపై తన ఫొటోలు వేసుకుని చరిత్ర సృష్టించానని వైసీపీ నాయకులు గొప్పలు చెప్పుకోవడం హాస్యాస్పదమని విమ ర్శించారు. భూమి హక్కు పత్రాలపై ఫొటోలు ఎందుకు..భూమి మీద హక్కా..ఫొటో మీద హక్కా అంటూ వైసీపీ నాయకులను ఎండ గట్టారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, దావోస్ వంటి అంతర్జా తీయ వేదికలపై రాష్ట్రానికి పరిశ్రమలు, పెట్టుబడులు తీసుకు రావడమే లక్ష్యంగా నిరంతరం శ్రమిస్తున్నారని



పేర్కొన్నారు. రాష్ట్రా భివృద్ధే ఏకైక ధ్యేయంగా ముందుకు సాగుతున్న నాయకుడు చంద్ర బాబేనని స్పష్టం చేశారు. రాబోయే రోజుల్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా ఏఐ డాక్టర్ ప్రతిఒక్కరి ఆరోగ్యాన్ని పర్యవేక్షించే స్థాయికి రాష్ట్రాన్ని తీసుకెళ్లే దిశగా సీఎం చంద్రబాబు ముందడుగు వేస్తున్నారని తెలిపారు. వైసీపీ పాలనలో నిరంతర విద్యుత్ సరఫరా కోసం ప్రజలు నానా ఇబ్బందులు పడ్డారని గుర్తుచేశారు. ఇప్పుడు పీఎం సూర్యఘర్, కుసుమ్ పథకాల ద్వారా ఇళ్లపైన, పొలాల్లో సోలార్ విద్యుత్ ఏర్పాటు చేసుకునే అవకాశం కల్పించామని చెప్పారు. దీనికి రాష్ట్ర ప్రభుత్వం పూర్తిస్థాయిలో సహకరిస్తోందని తెలిపారు. గ్రీన్ అమ్మోనియా, గ్రీన్ హైడ్రోజన్ వంటి భవిష్యత్ ఇంధన ఉత్పత్తుల దిశగా కూడా కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తోందన్నారు. ప్రభుత్వ కృషితో 20 లక్షల మంది రైతులు ప్రకృతి సేద్యం వైపు అడుగులు వేస్తున్నారని పేర్కొన్నారు. నరకాసురుడు లాంటి చెడ్డ పాలకులు మళ్లీ సమాజానికి నష్టం చేయకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. వైసీపీ ప్రభు త్వం ఐదేళ్లలో రూ.32 వేల కోట్ల కరెంటు ఛార్జీలు పెంచి, లక్షల కోట్ల అప్పులు చేసి రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టిందని ధ్వజమె త్తారు. గత పాలకులు విధించిన రూ.4,600 కోట్ల డ్యూటీని ప్రజలపై భారం పడకుండా కూటమి ప్రభుత్వం రద్దు చేసింది అని తెలిపారు. ఎన్నికల ముందు చెప్పినట్టుగానే కరెంటు ఛార్జీలు పెంచలేదని, ఇది సమర్థ నిర్వహణ వల్లే సాధ్యమైందన్నారు. ప్రతి యూనిట్ విద్యుత్ ఉత్పత్తి లేదా సరఫరాకు రూ.5.19 ఖర్చవు తున్నా, ప్రజలపై భారం పడకుండా 39 పైసలకు యూనిట్ ఖర్చు తగ్గించామని, త్వరలో మరో రూ.1.20 మేర కొనుగోలు భారాన్ని తగ్గించే దిశగా ప్రయత్నాలు చేస్తున్నామని చెప్పారు.

# బౌద్ధ సర్క్యూట్‌ల అభివృద్ధికి ప్రణాళికలు

- సేవా పథంలో బుద్ధ విహార్ గొప్ప విషయం
- పర్యాటక శాఖ మంత్రి దుర్గేష్ వెల్లడి
- ఉండ్రాజవరంలో మైత్రేయ బుద్ధ విహార్ కలశ ప్రతిష్ఠ
- పాల్గొన్న స్కిల్ డెవలప్‌మెంట్ చైర్మన్ బూరుగుపల్లి శేషారావు



నిడదవోలు(చైతన్యరథం): రాష్ట్రంలో చారిత్రాత్మక బౌద్ధ క్షేత్రా లను అనుసంధానం చేస్తూ అంతర్జాతీయ స్థాయి బుద్ధిస్ట్ సర్క్యూ ట్‌లుగా అభివృద్ధి చేస్తున్నామని మంత్రి కందుల దుర్గేష్ వెల్లడిం చారు. తూర్పుగోదావరి జిల్లా నిడదవోలు నియోజకవర్గం ఉండ్రా జవరం మండలంలో నిర్మించిన మైత్రేయ బుద్ధ విహార్ కలశ ప్రతిష్ఠ మహోత్సవం ఆదివారం అత్యంత భక్తిశ్రద్ధల మధ్య నిర్వ హించారు. పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్, స్కిల్ డెవలప్‌మెంట్ చైర్మన్ బూరుగుపల్లి శేషారావు ముఖ్యఅతిథులుగా హాజరై బుద్ధుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతకుముందు తణుకు నుంచి ఉండ్రాజవరం వరకు బౌద్ధ భిక్షువులతో కలిసి శాంతి ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ గత 11 ఏళ్లుగా బౌద్ధ భిక్షువు ఆనాలయు నేతృత్వంలో బౌద్ధ ధర్మపీఠం చేస్తున్న సేవలు అభినందనీ యమన్నారు. ఒక ఎకరం విస్తీర్ణంలో నిర్మించిన ఈ విహార్ ద్వారా చిన్నారులకు విద్య, వైద్యం, యోగా, ధ్యానం, వక్తృత్వం, కరాటే, చిత్రలేఖనంలో ఉచిత శిక్షణ అందించడం గొప్ప విషయమని కొనియాడారు. కేవలం మతపరమైన కేంద్రంగానే కాకుండా, రాజ్యాంగ పరిరక్షణకు, శాంతి మార్గానికి ఈ విహార్ వేదిక కావ డం సంతోషకరమన్నారు. ఆంధ్రప్రదేశ్‌లోని అమరావతి, నాగార్జు నకొండ, బొజ్జన్నకొండ, తోట్లకొండ వంటి చారిత్రాత్మక బౌద్ధ ప్రాంతాలను కలిపి బుద్ధిస్ట్ సర్క్యూట్‌గా తీర్చిదిద్ది కేంద్ర ప్రభుత్వ సహకారంతో పర్యాటక రంగంలో అగ్రగామిగా నిలుపుతామని పేర్కొన్నారు. గతంలో వియత్నాంలో జరిగిన బుద్ధ భగవానుని పవిత్ర అస్థికల ప్రదర్శన బాధ్యతను పీఎంవో తనకు అప్పగించడాన్ని తన జీవితంలో దక్కిన అరుదైన గౌరవంగా గుర్తుచేసు కున్నారు. రాష్ట్రంలో శాతవాహనుల కాలం నాటి బౌద్ధ ఆరా మాలు, స్తూపాలు మరియు విగ్రహాలను సంరక్షిస్తూ, భావితరాలకు బౌద్ధ వారసత్వాన్ని అందిస్తామని స్పష్టం చేశారు.

# బీసీ గురుకుల పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తున్నాం

- త్వరలోనే పాఠశాలకు ప్రహరీ గోడను నిర్మిస్తాం
- దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి
- ఆత్మకూరులో సరస్వతి దేవీ విగ్రహ ఆవిష్కరణ



ఆత్మకూరు (చైతన్యరథం): ఆత్మకూరు బీసీ గురుకుల పాఠ శాల అభివృద్ధికి కృషి చేస్తున్నామని దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి తెలిపారు. ఆదివారం ఆత్మకూరు ప్రభుత్వ బాలికల గురుకుల పాఠశాలలో సరస్వతీ దేవి విగ్ర హాన్ని మంత్రి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పాఠశాల అధ్యాపకులు, విద్యార్థులు, స్థానిక ప్రజాప్రతినిధులు మంత్రికి ఘనస్వాగతం పలికారు. రథసప్తమి పర్వదినాన విద్యార్థుల చదు వుల తల్లి అయిన సరస్వతీ దేవి విగ్రహాన్ని ఆవిష్కరించడం ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు. విగ్రహ మండప నిర్మా ణానికి ఆర్థిక సహకారం అందించిన దాత కంచి పరమేశ్వర్ రెడ్డిని, అలాగే గురుకుల పాఠశాల అధ్యాపకులను అభినం దించారు. గురుకుల పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణానికి నిధులు అవసరమని కోరిన వెంటనే లోకేష్ నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చినట్లు మంత్రి ఆనం వెల్లడించారు. త్వర లోనే సంబంధిత అధికారులతో అంచనాలు తయారు చేయించి, వచ్చే విద్యా సంవత్సరం నాటికి ప్రహరీ గోడను పూర్తిస్థాయిలో నిర్మించేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. అదేవిధంగా, పాఠశాలకు అవసరమైన అదనపు వసతులు కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తున్నదని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో పావని, తహసీల్దార్ పద్మజ, దాత కంచి పరమేశ్వర్ రెడ్డి, గురుకుల పాఠశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

### క్రీడా వికాస కేంద్రానికి భూమిపూజ

జిల్లాస్థాయిలోనే నెంబర్ వన్‌గా అత్యాధునిక సౌకర్యాలతో 20 ఎకరాల్లో ఆత్మకూరు క్రీడా వికాస కేంద్రాన్ని అభివృద్ధి చేస్తా మని మంత్రి ఆనం రామనారాయణరెడ్డి తెలిపారు. ఆదివారం ఆత్మకూరులోని గురుకుల పాఠశాల సమీపంలో రూ.1.80 కోట్ల వ్యయంతో నిర్మించనున్న క్రీడా వికాస కేంద్రానికి మంత్రి భూమి పూజ నిర్వహించారు. సుమారు 20 ఎకరాల విశాల స్థలంలో ఆధునిక వసతి సౌకర్యాలతో క్రీడా వికాస కేంద్రాన్ని అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. ఆరు నెలల లోపే పనులు పూర్తి చేసేందు కు చర్యలు తీసుకుంటున్నామని స్పష్టం చేశారు. ఈ కార్యక్ర మంలో జిల్లా క్రీడాప్రాధికార సంస్థ అధికారి పాండురంగారావు, డిప్యూటీ డీఈఓ జానకిరామ్, ఆర్డీవో పావని, కమిషనర్ గంగా ప్రసాద్, తహసీల్దార్ పద్మజ, స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ నిర్వా హకులు రమణయ్య, పీడీ సరిత, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

### ఆత్మకూరు మణిహారంగా నగరవనం

ఆత్మకూరు మణిహారంగా నగరవనాన్ని అభివృద్ధి చేస్తామని మంత్రి ఆనం రామనారాయణరెడ్డి తెలిపారు. ఆదివారం ఆత్మకూ రు ఆంధ్ర ఇంజనీరింగ్ కళాశాల సమీపంలోని అటవీ శాఖ భూముల్లో ఏర్పాటు చేయనున్న నగరవన ప్రాంతాన్ని ఆయన పరిశీలించారు. నగరవన ఏర్పాటుపై అటవీ శాఖ అధికారులతో మంత్రి చర్చించారు. నగరవన అభివృద్ధికి రూపొందించిన మ్యాప్‌లను అధికారులు మంత్రికి వివరించారు. ఈ ప్రాజెక్టుకు ప్రభుత్వం రూ.1.40 కోట్ల నిధులను మంజూరు చేయగా, ఇప్ప టికే రూ.98 లక్షలు విడుదల చేసినట్లు మంత్రి వెల్లడించారు. ప్రాధాన్యత క్రమంలో మిగిలిన నిధులు కూడా విడుదల చేస్తామని తెలిపారు. తొలి విడతలో సుమారు 100 ఎకరాల భూముల్లో అవసరమైన మేర భూమిని చదును చేసి, వాకింగ్ ట్రాక్, క్రీడా పరికరాల ఏర్పాటు, స్నేక్ పార్క్, కాఫీ పార్క్, సోలార్ లైటింగ్ వ్యవస్థ, విస్తృత ప్లాంటేషన్ వంటి ఆహ్లాదకరమైన మౌలిక వసతులను ఏర్పాటు చేయనున్నట్లు వివరించారు.

# అబద్ధాలు, అసత్యాలకు అంబాసిడర్ వైసీపీ

- దోపిడీ, లూటీ కోసమే జగన్ పాదయాత్ర
- మంత్రి నిమ్మల రామానాయుడు

భీమవరం(చైతన్యరథం): పశ్చిమగోదావరి జిల్లా తెలుగు దేశం పార్టీ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్ర మం ఆదివారం భీమవరంలో జరిగింది. మంత్రి నిమ్మల రామా నాయుడు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. జిల్లా టీడీపీ అధ్యక్షులు మంతెన రామరాజు ఇతర కార్యవర్గ సభ్యులతో ప్రమాణ స్వీకా రం చేయించి అభినందించారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లాల్సిన బాధ్యత టీడీపీ కార్యకర్తలదేనని పేర్కొన్నారు. వైసీపీ చేస్తున్న అసత్య ప్రచారాన్ని తిప్పికొట్టాలని పిలుపు నిచ్చారు. అబద్ధాలు, అసత్యాలకు బ్రాండ్ అంబాసిడర్ వైసీపీ పార్టీ. అబద్ధాలు, అసత్యాలకు చొక్కా ప్యాంటు వేస్తే ఎలా ఉంటుందో అది జగన్. ఒక్క ఛాన్స్ అంటూ అధికారంలోకి వచ్చిన జగన్ రాష్ట్రాన్ని 20 ఏళ్లు వెనక్కి తీసుకువెళ్లాడు. ఎన్నికలకు సంవత్సరంన్నర ముందు పాదయాత్ర చేస్తానని జగన్ చెప్పడం అధికారం మాటున దోపిడీ, లూటీకి పాల్పడేందుకేనని ధ్వజ మెత్తారు. గత ఐదేళ్లు అధికారం అడ్డుపెట్టుకుని ఇసుక మైనింగ్



లిక్కర్, భూములు కబ్జాకు పాల్పడ్డారని మండిపడ్డారు. ఎన్నికల ముందు వస్తానని చెప్పడంలోనే ప్రజల కోసం కాదనే మనస్త త్వం అర్థమవుతుంది. జగన్‌కు అధికారం ఇచ్చినప్పుడు తాడేప ల్లి ప్రసాదంలో మొద్దు నిద్రపో యారు. అడపాదడపా ప్రజల్లోకి వచ్చినా 144 సెక్షన్, 30 యాక్ట్, ముందస్తు అరెస్టులు, హౌస్ అరెస్టులు, పరదాలు, బారికేడ్లు అడ్డుపెట్టుకు న్నారు. రాజకీయాల్లోనూ పార్టీని నడిపే అర్హత జగన్‌కు లేదని హితవుపలి కారు. జగన్ మళ్లీ అధికారంలోకి వస్తే పిల్లల భవిష్యత్తు, భావితరాల భవిష్యత్తు శూన్యమని ప్రజలు భయపడుతున్నారని పేర్కొన్నారు.

## నెల్లూరు అభివృద్ధిలో వెల్ఫేర్ అసోసియేషన్

# వారిని భాగస్వాములను చేస్తాం

- జూన్ కల్లా ప్రతి ఇంటికీ కొళాయి కనెక్షన్
- పురపాలక మంత్రి పొంగూరు నారాయణ



నెల్లూరు(చైతన్యరథం): నెల్లూరు వెల్ఫేర్ ఫెడరేషన్ తొమ్మిదో వార్షికోత్సవం ఆదివారం జరిగింది. మంత్రి పొంగూరు నారాయణ పాల్గొన్నారు. నేతాజీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. నెల్లూరు మేరీ జాన్ మేగజైన్ విడుదల చేశారు. మంత్రికి నెల్లూరు వెల్ఫేర్ ఫెడరేషన్ అధ్యక్షులు చంద్రశేఖర్‌రెడ్డి, కమిటీ సభ్యులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నెల్లూరు వెల్ఫేర్ ఫెడరేషన్ తొమ్మిదో వార్షికోత్స వంలో పాల్గొనటం చాలా సంతోషంగా ఉంది. అభివృద్ధి పనుల పరిశీలనకు నేను చాలా దేశాలు తిరిగాను. మహానగరాలకే పరిమి తమైన వెల్ఫేర్ ఫెడరేషన్ సంస్కృతిని నెల్లూరుకు తొమ్మిదేళ్ల క్రితమే పరిచయం చేసిన ఫౌండర్ ప్రెసిడెంట్ చంద్రశేఖర్‌రెడ్డిని అభినం దిస్తున్నా. నేతాజీ జయంతినాడు 2017లో నెల్లూరు వెల్ఫేర్ ఫెడరేషన్ ఏర్పాటు చేసి 8 అసోసియేషన్స్‌ను 42 రెసిడెంట్ వెల్ఫేర్ అసోసియేషన్స్‌కి పెంచారు. వెల్ఫేర్ అసోసియేషన్‌కు ఏ అవసరం వచ్చినా సహాయ సహకారాలు అందిస్తామని వెల్లడించారు. నెల్లూ రు అభివృద్ధిలో వెల్ఫేర్ అసోసియేషన్‌లను భాగస్వామ్యులను చేస్తామని తెలిపారు. జూన్ కల్లా ప్రతి ఇంటికీ మంచినీటి కొళాయి కనెక్షన్ ఇప్పిస్తామని తెలిపారు. నగరంలో వెయ్యి సీసీ కెమెరా లతో పర్యవేక్షణ ఏర్పాటు చేస్తున్నాం. ఏడు చోట్ల సిగ్నలింగ్ వ్యవస్థను పెట్టాం. పన్నుల ద్వారా వచ్చే ఆదాయాన్ని మున్సిపా లిటీల అభివృద్ధికే ప్రభుత్వం కేటాయించింది. రూ.200 కోట్లతో సిటీలోని 15 మున్సిపల్ హైస్కూళ్లను అంతర్జాతీయ ప్రమాణాలతో సిద్ధం చేస్తున్నామని వెల్లడించారు. తనపై గౌరవంతో సిఐఎస్‌ఆర్ ఫండ్స్‌తో ముందుకొచ్చిన దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. 2017 లో నెల్లూరు సిటీ సగం మునిగిపోయింది. ముంపు ముప్పు తప్పిం చేందుకు కాలువలను ఆధునికీకరిస్తున్నాం. దాన్ని కూడా కొంత మంది రాజకీయం చేస్తున్నారని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ నందన్, ఇన్‌చార్జి మేయర్ రూప్‌కుమార్ యాదవ్, నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, మురళీకృష్ణ స్వీట్స్ అధినేత గోను సుబ్బారావు, 42 వెల్ఫేర్ అసోసియేషన్ల అధ్యక్షులు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## సురక్షిత తాగునీటితో ఆరోగ్యం

- నిధులు వెచ్చించి పథకాలు ప్రారంభించాం
- కూటమి ప్రభుత్వాన్ని ఆశీర్వదించండి
- జలవనరుల మంత్రి నిమ్మల రామానాయుడు



పాలకొల్లు(చైతన్యరథం): రాష్ట్రంలో పనిచేసేది కూటమి ప్రభు త్వమేనని, ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలని అధిక నిధులు వెచ్చించి సురక్షిత తాగునీరు అందిస్తుందని, అటువంటి కూటమి ప్రభుత్వాన్ని ప్రజలు ఆశీర్వదించాలని జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. పాలకొల్లు మండలంలో రూ.1.67 కోట్లతో తాగునీటి సరఫరా అభివృద్ధి పనులకు సంబం ధించి దగ్గులూరు గ్రామంలో రూ.50.40 లక్షలు, గవరపేట గ్రామంలో మంచినీటి పథకం ప్రారంభం రూ.40.50 లక్షలు, మరో రూ.15 లక్షలతో పైప్ లైన్, ట్యాప్ కనె క్షన్స్ వంటి పనులకు కూటమి నాయకులతో కలిసి శంకుస్థాపన చేశారు. పాలమూరు గ్రామంలో రూ.61.20 లక్షలతో మంచినీటి పథకాన్ని ప్రారం భించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత వైసీపీ ఐదేళ్ల పాలనలో ప్రజల ఆరోగ్యాన్ని పట్టించుకోలేదని అన్నారు. పాలకొల్లు నియోజకవర్గంలోనే కాదు.. ఈ మూడు గ్రామాల్లోనూ గత టీడీపీ ప్రభుత్వం, నేటి కూటమి ప్రభుత్వంలో మాత్రమే అభివృద్ధి పనులు జరిగాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్ మోహన్, కోడి విజయభాస్కర్, సర్పంచ్ పంచదార స్వామి నాయుడు, సర్పంచ్ కొలిమిర వెంకటేశ్వరరావు, సర్పంచ్ విశ్వనాథం కనకభద్రం, నాయకులు పాములు రజనికుమార్, గండేటి వెంకటేశ్వరరావు, పెచ్చెట్టి బాబు, పణుతుల సూరిబా బు, కామిశెట్టి అయ్యప్ప నాయుడు, పెనుమత్స శ్రీనివాసరాజు, అందెకోటి వీరభద్రం, వద్దేగని, కొక్కిరిమెట్ల నాగేశ్వరరావు, బుంగ జ్ఞానప్రకాష్, సాధనల దుర్గబాబు పణుతుల చిన్న నాగేశ్వరరావు, బొక్కా శీనుబాబు, పణుతుల రమేష్, సామంత పూడి అవతార్ రాజు, వరద ధనరాజు, గోళ్ళ రమాకాంత్, బొప్పె నాగేంద్ర, సామంతపూడి రామకృష్ణంరాజు, మల్ల వెంకట మురళి, రాయిప్రసాద్, యల్ల పు సత్యనారాయణ, యల్లపు లోకేష్, దాడి వీరబాబు, బీశెట్టి శివ, సూరిశెట్టి ఆదినారాయణ గ్రామ ప్రజలు తదితర నాయకు లు పాల్గొన్నారు.

## నెల్లూరు జిల్లాకు
## రాష్ట్రస్థాయి గుర్తింపు

- రాష్ట్ర స్థాయిలో దక్కిన 5వ స్థానం
- ఉత్తమ ఎన్నికల నిర్వహణ
- సర్‌లో ప్రతిభకు అవార్డ్



నెల్లూరు(చైతన్యరథం): స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రి యలో అత్యుత్తమ ఎన్నికల మ్యాపింగ్‌ను సమర్థవంతంగా అమలు చేసినందుకు నెల్లూరు జిల్లా కలెక్టర్ హిమాన్షుశుక్లాకు రాష్ట్రస్థాయి అవార్డు లభించింది. విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ఆదివారం నిర్వహించిన 16వ జాతీయ ఓటర్ల దినోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్ చేతుల మీదుగా ఈ అవార్డు జిల్లా కలెక్టర్ అందుకున్నారు. ఉత్తమ ఎన్నికల నిర్వహణతో పాటు స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియలో అత్యుత్తమ ఎన్నికల మ్యాపింగ్‌ను విజయవంతంగా అమలు చేయడం ద్వారా నెల్లూరు జిల్లా రాష్ట్ర స్థాయిలో 5వ స్థానం సాధించింది. ఈ విశిష్ట సాధనకు గుర్తిం పుగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వివేక్ యాదవ్, రాష్ట్ర ఎన్నికల కమిషనర్ (పదవీ విరమణ) అధికారి నిమ్మగడ్డ రమేష్ కుమార్‌లతో కలిసి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజ యానంద్ జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లకు అవార్డును ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్‌తో పాటు జిల్లా ఎన్ని కల ఉప తహశీల్దార్ అషర్, ఉత్తమ బీఎల్‌ఓ పర్యవేక్షకుడిగా టి.ఎ.గూడూరుకు చెందిన రాంప్రసాద్, అలాగే జిల్లాలో అత్య ధిక మ్యాపింగ్ సాధించిన ఉత్తమ బీఎల్‌ఓగా బొల్లం వెంకట రమణయ్యలకు కూడా అవార్డులు అందుకున్నారు.

## పేద విద్యార్థుల సంక్షేమమే చంద్రబాబు లక్ష్యం

- మంత్రి డోలా బాలవీరాంజనేయస్వామి
- సీతమ్మధార వసతిగృహంలో ఆకస్మిక తనిఖీలు
- విద్యార్థికి ఉచిత వైద్యం చేయించేందుకు చర్యలు



విశాఖపట్నం(చైతన్యరథం): పేద విద్యార్థుల విద్య, ఆరోగ్యం, సంక్షేమంపై సీఎం చంద్రబాబు ప్రత్యేక శ్రద్ధ పెట్టారని సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి తెలిపా రు. ఆదివారం విశాఖ సీతమ్మధార సాంఘిక సంక్షేమ బాలుర వసతి గృహంలో మంత్రి ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. హాస్టల్‌లో వంటగది, మరుగుదొడ్లు, పరిసరాలు పరిశీలించారు. అనంతరం విద్యా ర్థులతో ముఖాముఖి నిర్వహించి హాస్టల్‌లో మెనూ వివరాలు, వసతులు, సమస్యలు అడిగి తెలుసుకున్నారు. తరువాత విద్యార్థులతో కలసి మంత్రి టిఫిన్ చేశారు. హాస్టల్లో పరిశుభ్రత, విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలపై సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులతో మాట్లాడు తున్న సందర్భంలో పుట్టుకతో కాళ్లు, చేతులు కలిసి పోయి వంకర్లతో బాధపడు తున్న విద్యార్థి మారిపల్లి చందును మంత్రి గమనించారు. వెంటనే విద్యార్థి ఆరోగ్య పరిస్థితిని వీడియో కాల్‌లో ప్లాస్టిక్ సర్జరీ డాక్టర్ సుబ్బారెడ్డికి మంత్రి వివరించారు. విద్యార్థికి ఉచి తంగా వైద్యం చేయించేలా చర్యలు తీసుకుంటానని తెలిపారు.

సీఎం చంద్రబాబు సంస్కరణలతోనే

## డిస్కంలకు దేశస్థాయిలో మెరుగైన రేటింగ్



- విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్

అమరావతి(చైతన్యరథం): వైసీపీ హయాంలో నిర్వీర్యమైన రాష్ట్ర విద్యుత్ వ్యవస్థకు కూటమి ప్రభుత్వం పునర్జీవనం పోసిందని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు. సీఎం చంద్రబాబు నాయుడు నాయ కత్వంలో చేపట్టిన సమగ్ర విద్యుత్ సంస్కరణల ఫలితంగానే రాష్ట్ర విద్యుత్ పంపిణీ సంస్థలు(డిస్కంలు) దేశ స్థాయిలో మెరుగైన రేటింగ్‌లు సాధించా యని మంత్రి తెలిపారు. కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ని పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ విడుదల చేసిన తాజా వార్షిక నివేదికలో రాష్ట్ర డిస్కంల పనితీరుకు ఉన్నత రేటింగ్‌లు లభించడంపై మంత్రి హర్షం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం రాజకీయ ప్రయోజనాల కోసం విద్యుత్ రంగాన్ని నాశనం చేసిందని, అప్పుల ఊబిలో ముంచి డిస్కంలను నిర్వీర్యం చేసిందని విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే విద్యుత్ రంగంపై ప్రత్యేక దృష్టి సారించిందని మంత్రి గుర్తు చేశారు. సాంకేతిక, వాణిజ్య నష్టాలను గణనీయంగా తగ్గించడం, విద్యుత్ బిల్లుల వసూలు సామర్థ్యాన్ని పెంచడం, అలాగే రాష్ట్ర ప్రభుత్వం నుంచి సబ్సిడీలను జాప్యం లేకుండా విడుదల చేయడం వంటి చర్యలతో డిస్కంల పనితీరు మెరుగుపడిందని తెలిపారు. ఇవే దేశస్థాయిలో రేటింగ్‌లు పెరగ డానికి కారణమని స్పష్టం చేశారు. ఈ విజయానికి కారణమైన విద్యుత్ శాఖ ఉద్యోగులు, ఇంజినీర్లు, ఫీల్డ్ సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు. ప్రతి ఉద్యోగి అంకితభావం, రెట్టింపు ఉత్సాహంతో పనిచేయడం వల్లే ఈ ఫలితాలు సాధ్యమయ్యాయని తెలిపారు. భవిష్యత్తులో డిస్కంల రేటింగ్‌లు మరింత మెరుగయ్యేలా అదే స్ఫూర్తితో పనిచేయాలని సూచించారు. గృహ, పారిశ్రామిక, వ్యవసాయ వినియోగదారులకు నాణ్యమైన, నిరంతరాయ విద్యుత్ సరఫరా అందించడమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని మంత్రి స్పష్టం చేశారు. అంతేకాకుండా రాబోయే మూడేళ్లలో విద్యుత్ ఛార్జీలను యూనిట్‌పై రూ.1.19 మేర తగ్గించే దిశగా ప్రభుత్వం కట్టుదిట్టంగా కృషి చేస్తోందని వెల్ల డించారు. విద్యుత్ రంగాన్ని ఆర్థికంగా బలోపేతం చేయడమే కాకుండా ప్రజలపై భారం తగ్గించే విధానాలనే కూటమి ప్రభుత్వం అమలు చేస్తోందని, రాష్ట్ర అభివృద్ధికి ఇది కీలక మైలురాయిగా నిలుస్తుందని పేర్కొన్నారు.

# అరసవిల్లిలో ఎంపీ అప్పల నాయుడు



విజయనగరం, (చైతన్యరథం): రథసప్తమిని పురస్కరించుకొని విజయనగరం పార్లమెంటు సభ్యుడు కలిశెట్టి అప్పలనాయుడు కుటుంబ సభ్యులతో కలిసి అరసవల్లి శ్రీ సూర్యనారాయణమూర్తి స్వామివారిని దర్శించుకున్నారు. వారి కుటుంబ సభ్యులతో పాటు ప్రజలందరూ అష్టైశ్వర్యాలతో, ఆయురారోగ్యాలతో, పాడిపంటలతో, సుఖసంతోషాలతో ఆనందంగా ఉండాలని, నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో వికసిత్ భారత- 2047, గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో స్వర్ణాంధ్ర 2047 సాకారం కావాలని, డబుల్ ఇంజన్ సర్కార్ లో రాష్ట్ర అభివృద్ధి గణనీయంగా జరగాలని స్వామివారిని వేడుకున్నట్లు తెలియజేశారు. . ఈ కార్యక్రమంలో ఎంపీ మాట్లాడుతూ అరసవిల్లి సూర్యనారాయణ మూర్తి విశిష్టతను మరింత విరసిల్లే విధంగా, మరింతమందికి చాటి చెప్పే విధంగా ఎన్డీఏ కూటమి ఆధ్వర్యంలో సీఎం నారా చంద్రబాబు నాయుడు రథసప్తమని ఏడు రోజులు పాటు రాష్ట్ర పండుగగా చేసుకునే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవడం హర్షణీయమన్నారు. యావత్తు శ్రీకాకుళం ప్రజల తరపున ఎన్డీఏ కూటమి కలిశెట్టి అప్పలనాయుడుహృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.



రథసప్తమి సందర్భంగా శ్రీవారి భక్తులతో తిరుమల కిటకిటలాడింది



## పోటెత్తిన అరసవల్లి

అరసవల్లి, (చైతన్యరథం): రథసప్తమి సందర్భంగా అరసవల్లిలోని ఆదిత్యుని ఆలయానికి భక్తులు పోటెత్తారు. భక్తుల

రద్దీ విపరీతంగా ఉండటంతో జిల్లా యంత్రాంగం కీలక నిర్ణయం తీసుకుంది. టికెట్ల విక్రయం నిలిపివేసింది. ఇప్పటికే జారీ చేసిన అన్నిరకాల పాస్లను రద్దు చేస్తున్నట్లు ప్రకటించింది. భక్తుల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణ దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించింది. రద్దీని క్రమబద్ధీకరించి భక్తులందరికీ దర్శనం అవకాశం కల్పిస్తామని జిల్లా కలెక్టర్ తెలిపారు. అన్ని క్యూలైన్లలో ఉచిత ప్రవేశం కల్పిస్తున్నట్టు చెప్పారు. ప్రస్తుత పరిస్థితుల్లో భక్తుల తాకిడి ఎక్కువగా ఉన్నందున వృద్ధులు, అనారోగ్యంతో ఉన్నవారు చిన్నపిల్లలు స్వామివారి దర్శనానికి ప్రత్యేకంగా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# కోలాహలంగా టీడీపీ జిల్లా కమిటీ ప్రమాణస్వీకారం

విశాఖపట్టణం, (చైతన్యరథం):టీడీపీ జిల్లా కార్యాలయంలో టీడీపీ పార్లిమెంట్ కార్యవర్గం ప్రమాణస్వీకారం వేడుక ఘనంగా జరిగింది. టీడీపీ పార్లమెంటు అధ్యక్షుడిగా చోడే వెంకట పట్టాభిరామ్, ప్రధాన కార్యదర్శిగా లొడగల కృష్ణ ఇతర కార్యవర్గం ప్రమాణ స్వీకారం చేసారు, ముఖ్య అతిథులుగా ఇన్చార్జి మంత్రి డోలా బాల వీరాంజనేయులు, హోమ్ మంత్రి వంగలపూడి అనిత నాయకులు, మాజీ మంత్రివర్యులు గంటా శ్రీనివాసరావు, బండారు సత్యనారాయణమూర్తి,ఆంధ్రప్రదేశ్ శాసన మండలి ప్రభుత్వ విప్‌లు పీవీజీఆర్ నాయుడు (గణబాబు ) డాక్టర్ వేపాడ చిరంజీవిరావు, ఎమ్మెల్యే లు వెలగపూడి రామకృష్ణ బాబు, పంచకర్ల రమేష్ బాబు, వంశీకృష్ణ శ్రీనివాస్ యాదవ్, పి వి విష్ణుకుమార్ రాజు,పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చోడే వెంకట పట్టాభిరామ్, విశాఖ మేయర్ పీలా శ్రీనివాసరావు, ఎన్టీఆర్ వైద్య సేవ చైర్మన్ సీతమ్ రాజు సుధాకర్, ఏపీ ఆయిల్ సీడ్స్ చైర్మన్ గండి బాబ్జి,వీఎంఆర్డీఏ చైర్మన్ ఎం ప్రణవ్ గోపాల్, విశాఖ పార్లమెంటు ప్రధాన కార్యదర్శి లోడగల కృష్ణ, రాష్ట్ర పార్టీ నాయకులు ఎండి నజీర్, కోరాడ రాజబాబు, ఒమ్మి సన్యాసిరావు, పుచ్చ విజయ్ కుమార్, పైల ముత్యాల నాయుడు,ఆరేటి మహేష్, అక్రమాని వెంకట్రావు,ఒమ్మి సన్యాసిరావు, వి స్ ఎన్ మూర్తి యాదవ్, కార్పొరేటర్లు విల్లురి భాస్కరరావు, ముక్క శ్రావణి,పళ్ళ శ్రీనివాసరావు ,హేనుక్, బొమ్మిడి రమణ, గేదెల లావణ్య, శ్రీవిద్య, గొలగని వీరారావు బుజ్జి, గంధం శ్రీనివాసరావు, రౌతు శ్రీనివాసరావు, పీవీ నరసింహ, మొల్లి లక్ష్మణరావు, బొడ్డు నరసింహమూర్తి,మీడియా కో ఆర్డినేటర్ బైరెడ్డి పోతన రెడ్డి, జిల్లా నాయకులు బండార అప్పారావు,బొట్టా వెంకటరమణ, కోట నరేష్, గోరపల్లి రాము, బమ్మిడి ఉమా, అబ్దుల్ అనిఫ్,గరికిన ఎల్లయ్య, గునిశెట్టి నాగేశ్వరరావు, నందవరపు సోములు, పొలమరిశెట్టి సీతారాం,ఈతలపాక సుజాత,శెట్టి గోపి, కొత్తపల్లిఊసరాణి,తోట శ్రీదేవి,హాలిత హేమలత, షేక్ బాబ్జి, పిడుగు మంగలక్ష్మి, తోట శ్రీదేవి, ఓమ్మిపోలరావు,గనగల సత్య,కాళ్ళ శంకర్, పప్పు రాజారావు,గాడి సత్యం,నర్రా వెంకటరమణ,జఫ్ రూల్లా, కండేపల్లి వరలక్ష్మి , చుక్క జోగారావు, తదితరులు పాల్గొన్నారు,









# ఏపీలో బుద్ధిస్ట్ సర్క్యూట్ ఏర్పాటు

## పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేశ్ వెల్లడి



నిడదవోలు, (చైతన్యరథం): ఏపీలోని చారిత్రాత్మక బౌద్ధ క్షేత్రాలను అనుసంధానం చేస్తూ అంతర్జాతీయస్థాయి 'బుద్ధిస్టు సర్క్యూట్'గా అభివృద్ధి చేస్తున్నామని మంత్రి కందుల దుర్గేశ్ వెల్లడించారు. ఆదివారం నిడదవోలు నియోజకవర్గం ఉండ్రాజవరంలో నిర్మించిన మైత్రేయ బుద్ధ విహార్ కలశ ప్రతిష్ఠ మహోత్సవాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. గత 11 ఏళ్లుగా బౌద్ధ బిక్షువు ఆనాలయు నేతృత్వంలో బౌద్ధ ధర్మపీఠం అందిస్తున్న సేవలు అభినందనీయమన్నారు. ఒక ఎకరం విస్తీర్ణంలో నిర్మించిన ఈ విహార్ ద్వారా చిన్నారులకు విద్య, వైద్యం, యోగా, ధ్యానం, వక్తృత్వం, కరాటే, చిత్రలేఖనంలో ఉచిత శిక్షణ అందించడం గొప్ప విషయమని కొనియాడారు. కేవలం మతపరమైన కేంద్రంగానే కాకుండా, రాజ్యాంగ పరిరక్షణకు, శాంతి మార్గానికి ఈ విహార్ వేదిక కావడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి విచ్చేసిన బౌద్ధ భిక్షువులు, ఉపాసకులు, ప్రజలు పాల్గొన్నారు.




లోకేష్ పుట్టినరోజు సందర్బంగా తాళ్ళరేవు మండలం, పి. మల్లవరం పంచాయతీ లో తాళ్ళరేవు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ధూళిపూడి వెంకటరమణ (బాబి), కృషి అమృత్ గోవు ఆధారిత ప్రకృతి వ్యవసాయ క్షేత్రంలో పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు. ఆయన ఆవిష్కరించిన మంత్రి నారా లోకేష్ సైకత శిల్పం అందరినీ ఆకర్షిస్తోంది.

# ఘనంగా నేతాజీ విగ్రహావిష్కరణ

## ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్



వింజమూరు, (చైతన్యరథం): వింజమూరు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హైస్కూల్ ప్రాంగణంలో నాగిరెడ్డి చారిటబుల్ ట్రస్ట్ సహకారంతో భారత స్వాతంత్ర సమరయోధుడు, ఆజాద్ హింద్ ఫౌజ్ వ్యవస్థాపకుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ విగ్రహావిష్కరణ ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ ముఖ్య అతిథిగా హాజరై నేతాజీ విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాకర్ల సురేష్ మాట్లాడుతూ, దేశ స్వాతంత్ర సాధనలో అసమానమైన త్యాగం, అపూర్వమైన ధైర్యసాహసాలు ప్రదర్శించిన నేతాజీ సుభాష్ చంద్రబోస్ విగ్రహావిష్కరణ కార్యక్రమంలో పాల్గొనడం తనకు ఎంతో గర్వకారణంగా, అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా ఆజాద్ హింద్ ఫౌజ్‌ను స్థాపించి, దేశ స్వాతంత్ర సంగ్రామానికి కొత్త దిశానిర్దేశం చేసిన మహనీయుడు నేతాజీ అని కొనియాడారు. సుభాష్ చంద్రబోస్ వంటి స్వాతంత్ర సమరయోధుల ఎన్నో ఏళ్ల నిరంతర పోరాటం, అపారమైన త్యాగాలు, అచంచలమైన సంకల్పబలమే నేటి తరానికి స్వేచ్ఛా స్వతంత్రాలను అందించిందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అలాంటి మహనీయుల సేవలను స్మరించుకోవడం, వారి ఆశయాలను భావితరాలకు తెలియజేయడం ఎంతో అవసరమని అన్నారు. ఇలాంటి గొప్ప కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి, యువతలో దేశభక్తి భావాలను పెంపొందించే ప్రయత్నం చేస్తున్న నాగిరెడ్డి చారిటబుల్ ట్రస్ట్ వారిని ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించారు. నేతాజీ సుభాష్ చంద్రబోస్ జీవితం, ఆదర్శాలు నేటి యువతకు స్ఫూర్తిదాయకంగా నిలవాలని, ఆయన చూపిన మార్గంలో నడిచినప్పుడే నిజమైన దేశాభివృద్ధి సాధ్యమవుతుందని ఈ సందర్భంగా తెలిపారు.



తిరుమల, (చైతన్యరథం): తితిదే నూతన జేఈఓగా నియమితులైన డాక్టర్ ఎ. శరత్ ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం తమ కుటుంబ సభ్యులతో కలిసి శ్రీవారిని దర్శించుకున్నారు. ఆయనకు ఆలయ అధికారులు తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం జేఈఓ తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడును మర్యాదపూర్వకంగా కలిశారు



# నెల్లూరు రూరల్‌లో వైసీపీ మటాష్

## తెలుగుదేశం పార్టీలోకి జోరుగా చేరికలు



నెల్లూరు రూరల్, (చైతన్యరథం): నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో 1వ డివిజన్, నవలాకులతోట కు చెందిన వైసీపీ నాయకుడు యనమల హరి బాబు యాదవ్, మిత్రబృందంతో వారికి కోటంరెడ్డి పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ కూటమిని మరింత బలోపేతం చేసే దిశగా అడుగులు వేస్తామన్నారు. రాష్ట్రం మొత్తం అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా పరుగులు పెట్టిస్తున్న ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు లక్ష్య సాధనకు సహకరించాలన్నారు. అందరం కలసికట్టుగా ఒక్కతాటిపై ఉండి, ప్రజలకు అందుబాటులో ఉందామని పిలుపునిచ్చారు. పై కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ కుడుముల చిరంజీవి, కో క్లస్టర్ ఇంచార్జ్ తంబి శ్రీనివాసులు, 1వ డివిజన్ టీడీపీ అధ్యక్షులు జావీద్, శ్రీ ఇరుకళల పరమేశ్వరి అమ్మవారి దేవస్థానం ఛైర్మెన్ ఒట్టురు సురేంద్ర యాదవ్, కోడూరుపాడు సొసైటీ చైర్మన్ గంగి జయరామిరెడ్డి, పెద్దచెరుకూరు సొసైటీ డైరెక్టర్ సుబ్బరామయ్య, తెలుగుదేశం పార్టీ నాయకులు జానకి రామయ్య, యనమల శేషు యాదవ్, సురేష్, విజయ్, షరీఫ్, బాషా, కోటా శేషు, రత్నం, శశి, లక్ష్మయ్య, జయరాం తదితరులు పాల్గొన్నారు.



నంద్యాల భద్రావతి భావనారుషి ఆలయంలోని భద్రావతి భావనారుషి స్వామి కల్యాణాన్ని వైభవంగా నిర్వహించారు. ఆదివారం ఉదయం స్వామి అమ్మవార్లకు పంచామృత అభిషేకాలు, అర్చనలు చేశారు.

# మతి చలించి మాట్లాడుతున్న మాజీ మంత్రులు

## కృష్ణా జిల్లా టీడీపీ అధ్యక్షుడు వీరంకి గురుమూర్తి ఎద్దేవా



పెనమలూరు, (చైతన్యరథం): కల్తీ మద్యం కేసులో జైలుకు వెళ్లి వచ్చి పిచ్చెక్కినట్లు జోగి రమేష్ మాట్లాడుతున్నాడని కృష్ణా జిల్లా టీడీపీ అధ్యక్షుడు వీరంకి గురుమూర్తి మండిపడ్డారు. పెనమలూరు నియోజకవర్గం, తాడిగడప మున్సిపాలిటీ, పోరంకి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కల్తీ మద్యం అమ్మి తప్పుచేసి దొరికింది మీరైతే ముఖ్యమంత్రి చంద్రబాబు, లోకేష్ ఎందుకు ప్రమాణం చేస్తారంటూ ప్రశ్నించారు. శిక్ష పడిన వారికి జైల్లో రాచ మర్యాదలు ఉండవని గతంలో మాట్లాడిన మీరే ఇప్పుడు విడ్డూరంగా నేను జైల్లో దోమతెరలు అడగలేదు, జైలు తిప్పారు, అటు ఇటు మార్చారు అని మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు. గతంలో ఉత్తరాంధ్ర ముద్దుబిడ్డ అచ్చం నాయుడు పైల్స్ ఆపరేషన్ చేసుకొని ఉంటే, ఎటువంటి ముందస్తు సమాచారం లేకుండా శ్రీకాకుళంలో ఎక్కించుకొని విజయవాడ వరకు మీరు తీసుకువెళ్లిన రోజులు గుర్తు లేవా అని ప్రశ్నించారు. అన్నెపున్నెం తెలియని కొల్లి రవీంద్రను 53 రోజులు జైల్లో పెట్టలేదా, గత ప్రభుత్వంలో బీసీల మీద దాడులు జరిగితే నోరెందుకు మెదపలేదని ఆవేదన వ్యక్తం చేశారు. మీరు చేసిన పాపాలు ఒక్కొక్కటి బయటకు వస్తున్నాయి దేవుడు ఉన్నాడు శిక్షిస్తాడు అంటున్నారుగా అదే జరుగుతుందని ఎద్దేవా చేశారు. మరో మాజీ మంత్రి పేర్ని నాని దెయ్యాలు వేదాలు వల్లించినట్లు మాట్లాడుతున్నారన్నారు. బియ్యం దొంగతనం చేసే వాళ్ళు, భూములు కబ్జాలు చేసే వాళ్ళు కూడా మాట్లాడుతున్నారా అంటూ ఎద్దేవా చేశారు. ఈ సమావేశంలో అగ్నికుల క్షత్రియ డైరెక్టర్ పీత గోపీచంద్, గౌడ్ కార్పొరేషన్ డైరెక్టర్ శివరాం ప్రసాద్, సాగర్ కార్పొరేషన్ డైరెక్టర్ వీరస్వామి, బీసీ సెల్ నాయకుడు సంఘపు రంగారావు,పెనమలూరు మండల పార్టీ అధ్యక్షులు కోయ ఆనంద్ ప్రసాద్, టిడిపి నాయకులు అనుమోలు ప్రభాకర్, తుమ్మలపల్లి హరికృష్ణ, సుచేరిత, దండమూడి సాయి సుధా, కూటమి నేతలు తదితరులు పాల్గొన్నారు.



సీఎం క్యాంప్ కార్యాలయంలో పార్లమెంట్ సమావేశాలలో ప్రస్తావించాల్సిన అంశాలపై ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అధ్యక్షతన నిర్వహించిన పార్లమెంటరీ పార్టీ సమావేశంలో పాల్గొన్న హిందూపురం పార్లమెంట్ సభ్యులు బికె పార్థసారథి, సహచర పార్లమెంట్ సభ్యులు

# టీడీపీ సీనియర్ నేత పొగిరి రమణ మృతికి సంతాపం

## కుటుంబ సభ్యులకు విజయనగరం పార్లమెంటు సభ్యుడు కలిశెట్టి పరామర్శ

గుడివాడ, (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యుడు, సీనియర్ నాయకుడు శ్రీ భీమేశ్వర స్వామి వారి దేవస్థాన ధర్మకర్తల కమిటీ సభ్యుడు పొగిరి రమణ ఆకస్మిక మృతి తెలిసిన విజయనగరం పార్లమెంటు సభ్యుడు కలిశెట్టి అప్పలనాయుడు ఆదివారం గుడివాడ శాసనసభ్యులతో కలిసి గణేష్ నగర్‌లోని ఆయన స్వగృహానికి వెళ్లి భౌతికకాయానికి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కష్ట సమయంలో తెలుగుదేశం పార్టీ కుటుంబం మొత్తం మీ వెంటే ఉందని వారికి భరోసాను ఇచ్చారు. దశాబ్దాలుగా పార్టీకి, ప్రజలకు నిబద్ధతతో సేవ చేసిన రమణ సేవలు ఎప్పటికీ మరువలేమన్నారు. ఆయన కుటుంబానికి అన్నివేళలా టీడీపీ అండగా ఉంటుందన్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని విజయనగరం పార్లమెంట్ సభ్యులు కలిశెట్టి అప్పలనాయుడు ప్రార్థించారు.





## తిరుమలలో వైభవంగా రథసప్తమి

తిరుమల, (చైతన్యరథం): తిరుమలలో రథసప్తమి వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. ఆదివారం తెల్లవారుజామున స్వామి వారికి సూర్యప్రభ వాహనసేవ నిర్వహించారు. వాహనంపై మలయప్పస్వామి కొలువుదీరి తిరుమాడ వీధుల్లో విహరిస్తూ భక్తులకు అభయప్రదానం చేశారు. రథసప్తమి సందర్భంగా శ్రీవారిని దర్శించుకునేందుకు భారీగా భక్తులు తరలివచ్చారు. దీంతో తిరుమలలో రద్దీ నెలకొంది.

# నెల్లూరును మోడల్ సిటీగా తీర్చిదిద్దుతాం: మంత్రి నారాయణ

## ప్రతీ ఇంటికీ కుళాయి.. నగరం నిండా నిఘా నేత్రాలు అంతర్జాతీయ స్థాయిలో మున్సిపల్ పాఠశాలలు, అభివృద్ధిలో భాగస్వాములుగా వెల్ఫేర్ అసోసియేషన్లు




నెల్లూరు, (చైతన్యరథం): నగర అభివృద్ధిలో రెసిడెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ల పాత్ర అత్యంత కీలకమని రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి పి. నారాయణ పేర్కొన్నారు. నెల్లూరు వెల్ఫేర్ ఫెడరేషన్ 9వ వార్షికోత్సవ వేడుకలు నగరంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మంత్రి నారాయణకు ఫెడరేషన్ అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి మరియు కమిటీ సభ్యులు ఘన స్వాగతం పలికారు.కార్యక్రమం ప్రారంభంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ చిత్రపటానికి మంత్రి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం 'నెల్లూరు మేరీ జాన్' అనే ప్రత్యేక మేగజైన్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఫెడరేషన్ సభ్యులు మాట్లాడుతూ.. మంత్రి నారాయణ నెల్లూరు సిటీ ఎమ్మెల్యేగా ఉండటం తమ అదృష్టమని, నగర అభివృద్ధి కోసం ఆయన చేస్తున్న కృషిలో తామంతా సైనికుల్లా పనిచేస్తామని ప్రతిజ్ఞ చేశారు.సభను ఉద్దేశించి మంత్రి నారాయణ మాట్లాడుతూ అభివృద్ధి పనుల పరిశీలనలో భాగంగా నేను అనేక దేశాలు తిరిగాను అని. అక్కడ వెల్ఫేర్ అసోసియేషన్లు చాలా పటిష్టంగా ఉన్నాయన్నారు.కేవలం మెట్రో నగరాలకే పరిమితమైన ఈ సంస్కృతిని 9 ఏళ్ల క్రితమే నెల్లూరుకు పరిచయం చేసి, 8 అసోసియేషన్ల నుండి 42 అసోసియేషన్లకు విస్తరించిన చంద్రశేఖర్ రెడ్డి కృషి అభినందనీయం అని తెలిపారు.వచ్చే జూన్ నాటికి నగరంలోని ప్రతి ఇంటికీ మంచినీటి కుళాయి కనెక్షన్ అందిస్తాం అని. భద్రత కోసం 1000 సిసి కెమెరాలు, ట్రాఫిక్ నియంత్రణకు 7 చోట్ల ఆధునిక సిగ్నలింగ్ వ్యవస్థను ఏర్పాటు చేస్తున్నాం అన్నారు. 200 కోట్లతో 15 మున్సిపల్ హైస్కూళ్లను అంతర్జాతీయ ప్రమాణాలతో తీర్చిదిద్దుతున్నాం అని నాపై గౌరవంతో సిఎస్ఆర్ (జూ=) నిధులు అందించిన దాతలకు ధన్యవాదాలు తెలిపారు. 2017లో నగరం ఎదుర్కొన్న వరద ముప్పును దృష్టిలో ఉంచుకుని కాలువల ఆధునీకరణ చేపడుతుంటే, దానిపై కూడా కొందరు రాజకీయం చేయడం విచారకరం అన్నారు. ప్రజల పన్నుల ద్వారా వచ్చే ఆదాయాన్ని తిరిగి మున్సిపాలిటీల అభివృద్ధికే ఖర్చు చేస్తున్నాం అని తెలియచేశారు. 2014లో కొందరి దుష్ప్రచారం వల్ల ఓడిపోయినప్పటికీ, వాస్తవాలను గ్రహించిన ప్రజలు 2024లో తనను భారీ మెజారిటీతో గెలిపించారని మంత్రి గుర్తు చేసుకున్నారు. అభివృద్ధి సంక్షేమమే ధ్యేయంగా ప్రజల రుణం తీర్చుకుంటానని ఆయన స్పష్టం చేశారు. మున్సిపల్ కమిషనర్ నందన్, ఇన్చార్జి మేయర్ రూప్ కుమార్ యాదవ్, నుడా ఛైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, మురళీకృష్ణ స్వీట్స్ అధినేత గోను సుబ్బారావు, 42 వెల్ఫేర్ అసోసియేషన్ల ప్రతినిధులు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# మండలాల వారీగా టీడీపీ బలోపేతానికి కృషి

## ఒంగోలు పార్లమెంట్ కమిటీ మొదటి సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి పిలుపు




కనిగిరి, (చైతన్యరథం): ఒంగోలు పార్లమెంట్ అధ్యక్షుడు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆధ్వర్యంలో ఒంగోలు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి కొఠారి నాగేశ్వరరావు అధ్యక్షతన ఒంగోలు పార్లమెంట్ కమిటీ మొదటి సర్వసభ్య సమావేశ కార్యక్రమాన్ని కనిగిరి నియోజకవర్గము, కనిగిరి పట్టణంలోని అమరావతి గ్రౌండ్ లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ పార్లమెంట్ కమిటీ సమావేశ కార్యక్రమానికి పార్లమెంట్ కమిటీ సభ్యులు 42 మంది కాను 31మంది హాజరయ్యారు. ఈ సమావేశంలో ఒంగోలు పార్లమెంట్ అధ్యక్షులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి కమిటీ సభ్యులతో పరిచయ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు ఉగ్ర మాట్లాడుతూ, పార్లమెంట్ కమిటీ సభ్యులు అందరూ పార్టీ అభివృద్ధి కోసం చేయవలసిన పనులను, బాధ్యతలను వారికి సూచించడం జరిగింది. పార్లమెంట్ కమిటీలోని సభ్యులు పని తీరును బట్టి వారి పదవులు కొనసాగుతాయని ఈ సందర్భంగా సమావేశంలో ముఖ్యంగా చెప్పారు. కమిటీ సభ్యులు ఒక్కొక్క మండలాన్ని ఎన్నుకొని పార్టీ అభివృద్ధి కోసం బాధ్యతగా పనిచేయాలని సూచించారు. అలాగే కమిటీ సభ్యుల, సలహాలు సూచనలను అధ్యక్షులు గారు అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశ కార్యక్రమంలో కార్యాలయ కార్యదర్శి షేక్ షరీఫ్, ఉపాధ్యక్షులు, అధికార ప్రతినిధులు, కార్యనిర్వాహక కార్యదర్శులు, కార్యదర్శులు, కోశాధికారి, మీడియా కో ఆర్డినేటర్ పాల్గొన్నారు.



తెలుగుదేశం పార్టీ ఒంగోలు పార్లమెంట్ కమిటీ పరిచయ సమావేశం జరిగింది. ప్రధాన కార్యదర్శి కఠారి నాగేశ్వరరావు అధ్యక్షతన సమావేశంలో పాల్గొన్న అధ్యక్షుడు ఎమ్మెల్యే ణతీ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి, పార్లమెంట్ కమిటీ ప్రతినిధులు

# ఘనంగా జాతీయ ఓటర్ల దినోత్సవ ర్యాలీ

## పాల్గొన్న గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల



గిద్దలూరు, (చైతన్యరథం): గిద్దలూరు పట్టణ ఎమ్మార్వో ఆఫీసులో జాతీయ ఓటర్ల దినోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే " ముత్తుముల అశోక్ రెడ్డి పాల్గొన్నారు. ఓటర్స్ డే సందర్భంగా బాలుర ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన వ్యాసరచన క్విజ్ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు ప్రశంసా పత్రం అందించి వారిని అభినందించారు. ఎలక్షన్ కమిషన్ ఆదేశానుసారం సీనియర్ ఓటర్స్ డే సందర్భంగా కొత్తగా ఓటరుగా నమోదు చేసుకున్న వారిని సన్మానించారు. జెండా ఊపి ర్యాలీ ని ప్రారంభించారు. అనంతరం అధికారులు , ప్రజలతో ర్యాలీలో పాల్గొన్నారు. చివరగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలు అందరికీ జాతీయ 16 వ ఓటరు దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఓటు అనేది అమూల్యమైనది అని ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటుహక్కు పొందడం ప్రతి పౌరుడి భాధ్యత, ప్రజాస్వామ్య దేశంలో ఓటు వజ్రాయుధం మన నియోజకవర్గంలో ప్రస్తుతం 2,41,000 ఓటర్లు ఉన్నారు, 18 సం " నిండిన ప్రతిఒక్కరూ ఓటు నమోదు చేసుకోవాలని అన్నారు. ప్రాంతానికి గాని మన భవిష్యత్తులో గాని మన దేశానికి గాని కావలసినటువంటి వ్యక్తులను ఎన్నుకోవడం ద్వారా ఈ దేశము సుభిక్షంగా సమగ్ర అభివృద్ధి చెందేలాగా ముందుకు పోయేదానికి వీలుంటుందన్నారు. 18 సంవత్సరాలు దాటిన ప్రతి ఒక్కరు ఓటు నమోదు చేసుకోవాలన్నారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా కూడా వారి యొక్క ఓటు హక్కును వినియోగించుకున్నప్పుడే ప్రజాస్వామ్య దేశంలో మనం అన్ని విధాలుగా ఓటు వినియోగించుకోవడం ద్వారా ముందుకు పోగలుగుతాం అని తెలిపారు



మార్కాపురం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన జాతీయ ఓటర్ల దినోత్సవం లో మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి, మార్కాపురం జిల్లా జాయింట్ కలెక్టర్ పులి శ్రీనివాసులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ ఓటు విలువ తెలుసుకొని నూతన ఓటర్లుగా నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు.

# రేపు యువగళం స్ఫూర్తి యాత్ర

## విజయవంతం చేయాలని కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి పిలుపు



కావలి, (చైతన్యరథం): కావలి నియోజకవర్గంలో యువగళం స్ఫూర్తి యాత్రకు సన్నాహాలు ముమ్మరంగా సాగుతున్నాయి. మంగళవారం నిర్వహించనున్న యువగళం స్ఫూర్తి యాత్రను ప్రతి తెలుగుదేశం పార్టీ కార్యకర్త పాల్గొని విజయవంతం చేయాలని కావలి శాసనసభ్యులు కావ్య కృష్ణారెడ్డి పిలుపునిచ్చారు. నారా లోకేష్ ప్రారంభించిన యువగళం కార్యక్రమానికి మూడేళ్లు పూర్తైన సందర్భంగా కావలి పట్టణంలోని ఎన్ టీఆర్ విగ్రహం నుంచి కావలి రూరల్ మండలం కొత్తపల్లి గ్రామంలోని 2000 కిలోమీటర్ల స్థూపం వరకు పాదయాత్ర నిర్వహించనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని ప్రతి టిడిపి కార్యకర్త భాగస్వామ్యం కావాలని ఆయన కోరారు. ఈ యువగళం స్ఫూర్తి యాత్రలో నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్సీ మరియు జిల్లా టీడీపీ అధ్యక్షులు బీద రవిచంద్ర ముఖ్య అతిథులుగా పాల్గొననున్నట్లు తెలిపారు.

# సీఎం సహాయనిధి పేదలకు వరం

## టీడీపీ నాయకుడు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి




నెల్లూరు రూరల్, (చైతన్యరథం): నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి 26 మందికి 11 లక్షల రూపాయల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు అందజేశారు. ముఖ్యమంత్రి సహాయనిధి పేదలపాలిట సంజీవని అన్నారు. పేదల ప్రాణరక్షణకు ముఖ్యమంత్రి సహాయనిధి అండగా నిలుస్తోందన్నారు. అనారోగ్యంతో బాధపడుతున్న పేదల ప్రాణాలకు భరోసా కల్పిస్తోందన్నారు. దరఖాస్తు చేసుకొన్న వారందరికీ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి సహాయనిధి మంజూరు చేస్తున్నారని తెలిపారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో ఇప్పటివరకు 405 మందికి 3 కోట్ల 88 లక్షల రూపాయల చెక్కులు అందజేశామన్నారు. పేదల సంక్షేమానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. మాటమీద నిలబడే ప్రభుత్వం తమదని.. ఎన్నికల్లో కూటమి ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తున్నామని అన్నారు. పై కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జులు, కో క్లస్టర్ ఇంచార్జులు, కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షుడు ఒంగోలు శాసనసభ్యుడు దామచర్ల జనార్ధన్ రావు ఆదివారం పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఒంగోలు నగరంలోని కర్నూల్ రోడ్డు ఫ్లైఓవర్‌లో పద్మావతి స్వీట్ షాప్‌ను ప్రారంభించారు. ఒంగోలు నగరంలోని 37వ డివిజన్‌లో టీడీపీ నాయకులు కప్పరపు శ్రీనివాసరావు కావేరి ఆనందరావు, కుంచాల వెంకటేశ్వర్లును పరామర్శించారు.



# అట్టహాసంగా అనంతపురం టీడీపీ కమిటీ ప్రమాణ స్వీకారం

## శుభాకాంక్షలు తెలిపిన మంత్రి పయ్యావుల కేశవ్, ఎమ్మెల్యేలు

అనంతపురం, (చైతన్యరథం): నగరంలోని కమ్మ భవన్‌లో అంగరంగ వైభవంగా టీడీపీ జిల్లా అధ్యక్షుడిగా పూల నాగరాజు, ప్రధాన కార్యదర్శిగా శ్రీధర్ చౌదరి, టిడిపి పార్లమెంట్ కమిటీ సభ్యుల ప్రమాణస్వీకారం చేశారు. తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలుపెద్ద ఎత్తున హాజరయ్యారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ఎమ్మెల్యేలు దగ్గుపాటి ప్రసాద్, గుమ్మనూరు జయరాం, అస్మిత్ రెడ్డి, బండారు శ్రావణి, వాల్మీకి ఫెడరేషన్ చైర్మన్ కప్పట్రాల బొజ్జమ్మ, మాంసాభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ ప్రకాష్ నాయుడ, కార్మిక సంక్షేమ బోర్డు చైర్మన్ వెంకటశివుడు యాదవ్, పలు కార్పొరేషన్ డైరెక్టర్లు, టిడిపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. జెండా వందనం చేసిన అనంతరం, ఎన్టీఆర్ విగ్రహానికి మంత్రి పయ్యావుల కేశవ్, జిల్లా అధ్యక్షుడు పూల నాగరాజు, ఎమ్మెల్యేలు కమిటీ సభ్యులు, పూలమాలవేసి నివాళు లర్పించారు.



జీడిపల్లి రిజర్వాయర్ నుంచి పేరూరు (అప్పర్ పెన్నార్) ప్రాజెక్ట్ ఎత్తిపోతల పథకం పనులు పునః ప్రారంభ కార్యక్రమానికి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి, పంప్ హౌస్-2 దగ్గర కాలువ పనులను అధికారులు, కాంట్రాక్టర్లు, కూటమి నాయకులతో కలిసి ప్రారంభించిన అనంతరం జరుగుచున్న పనులను పరిశీలించిన రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, ధర్మవరం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్

# సీఎం సహాయనిధి పేద కుటుంబాలకు భరోసా

## రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి



ఆత్మకూరు, చైతన్యరథం): పేదల ఆరోగ్యభద్రతకు అత్యధిక ప్రాధాన్యతనిస్తూ, పేద,మధ్యతరగతి కుటుంబాలకు సీఎం సహాయ నిధి భరోసాగా నిలుస్తుందని రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి అన్నారు. ఆదివారం ఆత్మకూరు ఆర్అండ్ బి అతిథిగృహంలో ఆత్మకూరు నియోజకవర్గ పరిధిలోని 67 కుటుంబాలకు రూ.39 లక్షల విలువైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను బాధిత కుటుంబసభ్యులకు మంత్రి ఆనం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ: అత్యవసర సమయాల్లో మన రాష్ట్రంలో, ఇతర రాష్ట్రాల్లోని కార్పొరేట్ ఆసుపత్రుల్లో వైద్యచికిత్సలు పొందిన కుటుంబాలు ఆర్థికంగా ఇబ్బందులు పడకుండా సీఎం సహాయ నిధి ద్వారా ఒక్కొక్క కుటుంబానికి లక్షలాదిరూపాయలు ఆర్థిక సహాయాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఉదారంగా మంజూరు చేస్తున్నారని చెప్పారు. ఒక్క ఆత్మకూరు నియోజకవర్గంలో తమ ప్రభుత్వం అధికారం చేపట్టినప్పటి నుంచి ఇప్పటివరకు 640మందికి రూ.6.18కోట్లు మంజూరు చేసి ఆ కుటుంబాలకు అండగా నిలిచినట్లు చెప్పారు. పేదల సంక్షేమంతో పాటు ఆరోగ్య భద్రతకు తమ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని ఈ సందర్భంగా మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పునరుద్ఘాటించారు.



కర్నూలు డీసీసీ బ్యాంకు చైర్మన్ డి. విష్ణువర్ధన్ రెడ్డి, కోడుమూరు బొగ్గుల దస్తగిరి, తెలుగు సినీ నిర్మాత, బండ్ల గణేష్ తిరుమల తిరుపతికి పాదయాత్ర చేస్తున్న సందర్భంగా, కోడుమూరు నియోజకవర్గంలో ప్రవేశించినప్పుడు ఆయనకు స్వాగతం పలికి, సంఘీభావం ప్రకటించి, ఆయన పాదయాత్ర సుభిక్షంగా కొనసాగాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో బండ్ల గణేష్ తో కొంత దూరం పాదయాత్ర చేసి, మద్దతు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలకు అంతర్జాతీయ ప్రమాణాలు

## పురపాలక శాఖామంత్రి డాక్టర్ నారాయణ వెల్లడి



నెల్లూరు, (చైతన్యరథం): నగరంలోని ప్రభుత్వ పాఠశాలలను అంతర్జాతీయ స్థాయికి తీర్చిదిద్దేందుకు రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ నడుం బిగించారు. సామాన్యుల పిల్లలకు కూడా కార్పొరేట్ స్థాయి విద్యను అందించాలనే సంకల్పంతో ఆయన నెల్లూరులోని మున్సిపల్ పాఠశాలలను స్వయంగా పర్యవేక్షిస్తున్నారు. ఇందులో భాగంగా నేడు స్టోన్‌హౌస్ పేటలోని మున్సిపల్ పాఠశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. బీవీఎస్ పాఠశాలను సందర్శించిన మంత్రి, అక్కడ జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. పాఠశాల అభివృద్ధి కోసం సుమారు రూ. 5.5 కోట్ల సీఎస్ఆర్ నిధులను ఓ దాత కేటాయిస్తున్నట్లు ఆయన ప్రకటించారు. కేవలం భవనాలే కాకుండా, అత్యాధునిక ల్యాబ్?లు, డిజిటల్ క్లాస్ రూమ్?లతో ఈ పాఠశాలను కార్పొరేట్ సంస్థలకు దీటుగా అభివృద్ధి చేయాలని అధికారులను ఆదేశించారు. బీవీఎస్ పాఠశాల మాత్రమే కాకుండా, నెల్లూరు నగరవ్యాప్తంగా 15 మున్సిపల్ హైస్కూల్స్ ని పైలట్ ప్రాజెక్ట్ కింద ఎంపిక చేసి, అంతర్జాతీయ ప్రమాణాలతో తీర్చిదిద్దుతున్నామన్నారు. ఇప్పటికే దాదాపు రూ. 15 కోట్లతో కేవలం నాలుగు నెలల రికార్డు కాలంలో వీఆర్ హైస్కూల్‌ను పునర్నిర్మించినట్టు చెప్పారు. దాతల సహకారం మరువలేనిదన్నారు. ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, డి.ఎస్. రెడ్డి వంటి ప్రముఖులు జిగ్మా, రెడ్డి ల్యాబ్స్ వంటి కార్పొరేట్ సంస్థలు తమ సీఎస్సార్ నిధులతో ఈ పాఠశాలల అభివృద్ధిలో భాగస్వాములవుతున్నారన్నారు. ముఖ్యంగా 42, 43, 48 డివిజన్లలో పాఠశాలల కొరతను తీర్చేందుకు, 5 ఎకరాల స్థలంలో కొత్త పాఠశాల నిర్మాణానికి శ్రీకారం చుట్టామన్నారు. దీనికోసం ఎంపీ సీఎం రమేష్ సుమారు రూ. 20 కోట్ల సాయం అందించేందుకు ముందుకు రావడం విశేషమన్నారు. పారిశుధ్య కార్మికులు, కూలీల పిల్లలు చదువుకునే ఈ మున్సిపల్ పాఠశాలలు ప్రపంచంలోనే అత్యుత్తమ పాఠశాలలుగా నిలుపుతామన్నారు. ప్రస్తుతం ఉన్న 54 మున్సిపల్ స్కూల్స్ లో 10 వేల మంది చదువుతుంటే, మేము అభివృద్ధి చేస్తున్న ఈ 15 స్కూల్స్ లోనే భవిష్యత్తులో 15 వేల మందికి పైగా విద్యార్థులు చేరేలా సౌకర్యాలు కల్పిస్తున్నామని తెలిపారు. క్రీడల కోసం స్టేడియంలను కూడా అందుబాటులోకి తెస్తున్నామన్నారు..మంత్రి నారాయణ తీసుకుంటున్న ఈ చొరవతో నెల్లూరు విద్యా హబ్?గా మారడమే కాకుండా, పేద విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటలు పడతాయని నగర ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ నందన్ , ఇంచార్జ్ మేయర్ రూప్ కుమార్ యాదవ్, మాజీ మున్సిపల్ చైర్పర్సన్ తాళ్లపాక అనురాధ, మాజీ జెడ్పిటిసి విజేత రెడ్డి, 7 వ డివిజన్ కార్పొరేటర్ కిన్నెర మాల్యాద్రి, స్థానిక టీడీపీ నేతలు పాల్గొన్నారు .

# త్వరలోనే మూడో ప్రపంచ ఆర్థిక వ్యవస్థగా భారత్

## జాతిని ఉద్దేశించి రాష్ట్రపతి గణతంత్ర ప్రసంగం

న్యూఢిల్లీ: భారత రాజ్యాంగం ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య గణతంత్ర దేశమైన భారతదేశానికి మూలస్తంభమని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అన్నారు. సోమవారం జనవరి 26 సందర్భంగా రాజ్యాంగ నిర్మా తలకు ఘనంగా నివాళులర్పించారు రాష్ట్రపతి. దేశ ప్రజలకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. దేశ హోదా, గతం, వర్తమానం, భవిష్యత్తులో దేశ దిశానిర్దేశాన్ని చాటిచెప్పే అమూల్యమైన సందర్భం ఇదని రాష్ట్రపతి అన్నారు. ప్రపంచంలో పలుచోట్ల అనిశ్చిత పరిస్థితి ఉన్నప్పటికీ భారతదేశం త్వరలోనే ప్రపంచంలోనే మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా నిలువనుందని చెప్పారు. సోమవారం 77వ గణతంత్ర దినోత్సవాన్ని జరుపుకోనున్న నేపథ్యంలో రాష్ట్రపతి ఆదివారం దేశ ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. భారతదేశ ప్రజాస్వామ్య జర్నీని వివరిస్తూ, భారత రాజ్యాంగం ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య గణతంత్ర దేశమైన భారతదేశానికి మూలస్తంభమని, న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం అనే ఆదర్శాలు భారత రాజ్యాంగంలో పొందుపరిచి ఉన్నాయని అన్నారు. రాజ్యాంగ నిబంధనల ద్వారా పటిష్టమైన జాతీయ స్ఫూర్తిని, దేశ సమైక్యతను రాజ్యాంగ నిర్మాతలు పాదుకొలిపారని చెప్పారు. నారీశక్తి ప్రాధాన్యతను ద్రౌపది ముర్ము ప్రముఖంగా ప్రస్తా విస్తూ వికసిత్ భారత్ నిర్మాణంలో నారీశక్తి కీలకమని అన్నారు. వ్యవసాయ రంగం నుంచి అంతరిక్షం వరకూ, స్వయం ఉపాధి నుంచి సాయుధ బలగాల వరకూ మహిళలు ప్రతిరంగంలోనూ తమదైన బలమైన ముద్రను చాటుతున్నారని అన్నారు.



ప్రపంచంలో పలుచోట్ల అనిశ్చిత పరిస్థితి ఉన్నప్పటికీ భారతదేశం త్వరలోనే మూడో అతిపెద్ద ప్రపంచ ఆర్థిక వ్యవస్థగా నిలువనుందని చెప్పారు. జీఎస్టీ అమలు, ఒన్ నేషన్-వన్ మార్కెట్ వంటి నిర్ణయాలను ప్రశంసించారు. ఇటీవల తీసుకున్న నిర్ణయాలతో జీఎస్టీ సిస్టమ్ మరింత సమర్థవంతంగా దేశ ఆర్థిక వ్యవస్థను పటిష్టం చేయగలిగిందన్నారు. 'ఆపరేషన్ సిందూర్'తో భారత సైన్యం సాధించిన విజయాన్ని రాష్ట్రపతి తన ప్రసంగంలో ప్రశంసించారు. పాకిస్థాన్‌లోని ఉగ్రశిబిరాలను వ్యూహాత్మకంగా సైన్యం ధ్వంసం చేసిందని, రక్షణ రంగంలో ఆత్మ నిర్భరత (స్వయం సమృద్ధిని)కు ఆపరేషన్ సిందూర్ నిదర్శనమని కొనియాడారు.



## గణతంత్ర వేడుకల్లో ముఖ్యఅతిథిగా ఉర్సులా వాన్ డెర్ లేయన్

న్యూఢిల్లీ: భారత 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు సోమవారం జరగనున్నాయి. ఈ వేడుకల్లో యూరోపియన్ కమిషన్ అధ్యక్షురాలు ఉర్సులా వాన్ డెర్ లేయెన్‌తో పాటు యూరోపియన్ కౌన్సిల్ అధ్యక్షుడు ఆంటోనియో లూయిస్ శాంటోస్ డాకోస్టా ముఖ్యఅతిథులుగా పాల్గొననున్నారు. ఇప్పటికే వీరు భారత్ చేరుకున్నారు. న్యూఢిల్లీ ఎయిర్‌పోర్టులో వీరికి కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ సహాయ మంత్రి జితిన్‌ప్రసాద ఘనస్వాగతం పలికారు. జనవరి 27న జరగనున్న 16వ భారత్, ఈయూ శిఖరాగ్ర సదస్సులో ప్రధాని మోదీతో కలిసి వీరు పాల్గొనను న్నారు. భారత పర్యటనలో భాగంగా వీరు.. రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతో సమావేశం కానున్నారు. మరోవైపు ఈ గణతంత్ర వేడుకలకు ఢిల్లీలోని కర్తవ్య పథ్ ఇప్పటికే ముస్తాబు అయింది. ప్రతి ఏటా జనవరి 26వ తేదీన దేశ రాజధాని న్యూఢిల్లీలో గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నారు. ప్రతి ఏటా ఈ వేడుకలకు ముఖ్యఅతిథులుగా ఏదో ఒక దేశానికి చెందిన ప్రముఖులు హాజరవుతూ వస్తున్న విషయం విదితమే.

## ఘోర రోడ్డు ప్రమాదం.. ఏడుగురు స్పాట్ డెడ్



గాంధీనగర్: గుజరాత్ బనాస్‌కాంతా జిల్లాలో జాతీయ రహదారిపై జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఏడుగురు మృతి చెందారు. మరో ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. అమీర్‌గఢ్ తాలూకా ఇక్బాల్‌గఢ్ సమీపంలోని పాలన్‌పూర్ – అబు జాతీయ రహదారిపై ఈ ప్రమాదం జరిగింది. వేగంగా వస్తున్న ట్రక్కు.. అదుపు తప్పి ఎదురుగా వస్తున్న ఇన్నోవా వాహనాన్ని ఢీ కొట్టింది. దాంతో కారు బోల్తా కొట్టింది. ఈ ప్రమాదంపై సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని.. స్థానికుల సహాయంతో సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను పాలన్‌పూర్ ఆసుపత్రికి తరలించారు. వారి పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు వెల్లడించారు. ఈ ప్రమాద సమయంలో ఇన్నోవా కారులో తొమ్మిది మంది ప్రయాణిస్తున్నారు. వీరంతా రాజస్థాన్‌కు చెందిన వారని పోలీసులు తెలిపారు. ఈ ప్రమాదంపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు జిల్లా ఎస్పీ ప్రశాంత్ సుంబే వెల్లడించారు. ఈ ప్రమాదానికి కారణమైన ట్రక్కు డ్రైవర్ పరారీలో ఉన్నాడని.. అతడి కోసం గాలింపు చర్యలు చేపట్టినట్లు చెప్పారు. డ్రైవర్ నిర్లక్ష్యంగా వాహనం నడపడంతోపాటు.. రాంగ్ సైడ్‌లో వాహనం రావడం వల్లే ఈ ప్రమాదం జరిగిందని తమ ప్రాథమిక విచా రణలో వెల్లడైందని జిల్లా ఎస్పీ వివరించారు. మృతదేహాలను పోస్ట్‌మార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించామన్నారు.

# ఓటరు ప్రజాస్వామ్య దేశానికి ఆత్మ

## యువత నమోదు కావాలి మన్‌కీబాత్‌లో ప్రధాని మోదీ

న్యూఢిల్లీ: భారతదేశ వ్యాప్తంగా ఇవాళ జాతీయ ఓటర్ల దినోత్సవం ఘనంగా జరుగుతోంది. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ యువతకు ప్రత్యేక పిలుపునిచ్చారు. మీ వయస్సు 18 ఏళ్లు నిండిన వెంటనే ఓటరుగా రిజిస్టర్ అవ్వండని కోరారు. ఈ రోజు భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిన తేదీ జనవరి 26కు ముందురోజు కావడంతో ఇది.. రాజ్యాంగ నిర్మాతలకు నివాళులర్పించే అవకాశంగా తాను భావిస్తున్నానని పేర్కొన్నారు. ఈ ఏడాది మొదటి 'మన్ కీ బాత్' (130వ ఎపిసోడ్)లో ఆది వారం యువ ఓటర్ల నమోదు విషయంపై మాట్లాడారు. ఓటరు డెమాక్రసీ దేశానికి ఆత్మ అని, యువత ఓటరుగా మారినప్పుడు ఆ ఊరు, గ్రామం లేదా నగరం మొత్తం ఒక్కటై స్వీట్లు పంచుకుని శుభాకాంక్షలు చెప్పాలని సూచించారు. ఇది ఓటు గురించి అవగాహన పెంచుతుందని ప్రధాని మోదీ చెప్పారు. 18 ఏళ్లు పూర్తయ్యాక ఓటరుగా రిజిస్టర్ అవ్వమని నా యువ స్నేహితులకు మళ్లీ పిలుపు నిస్తున్నానని తెలిపారు. ఓటరుగా ఉండటం కేవలం రాజ్యాంగపరమైన హక్కు మాత్రమే కాదు, భారత భవిష్యత్తును రూపొందించడంలో ప్రతి పౌరుడికి



గొప్ప బాధ్యత కూడా అని మోదీ తెలిపారు. ఎన్నికల ప్రక్రియలో గ్రాస్ రూట్ స్థాయిలో పనిచేసే వారందరినీ అభినందిస్తున్నానని, వారి కృషి వల్లే మన భారత ప్రజాస్వామ్యం బతికి ఉందని మోదీ చెప్పారు. అంతేకాదు ఎక్స్ (ట్విట్టర్)లో కూడా ప్రధా ని మోదీ ఓటర్ల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. 'జాతీయ ఓటర్ల దినోత్సవ శుభాకాంక్షలు. ఇది మన దేశ ప్రజాస్వామ్య విలువలపై విశ్వాసాన్ని మరింత బలోపేతం చేసే రోజు ఇది. ఎన్నికల సంఘం సిబ్బందికి అభినందనలు. ఓటరుగా ఉండటం రాజ్యాంగ హక్కు మాత్రమే కాదు, భారత భవిష్యత్తును రూపొందించే ముఖ్య బాధ్యత. ప్రజాస్వామ్య ప్రక్రియల్లో ఎల్లప్పుడూ పాల్గొని వికసిత భారత్ బలోపేతం చేద్దామని తన సందేశంలో పేర్కొన్నారు.

# పద్మ అవార్డులు ప్రకటించిన కేంద్రం

- 11 మంది తెలుగువారికి పద్మశ్రీ
- సినీనటులు మురళీమోహన్, రాజేంద్రప్రసాద్‌కు అవార్డులు
- నోరి దత్తాత్రేయుడుకు పద్మభూషణ్

న్యూఢిల్లీ: కేంద్ర ప్రభుత్వం ఆదివారం పద్మ అవార్డులను ప్రకటించింది. ఈసారి 5 మందికి పద్మ విభూషణ్, 13 మందికి పద్మభూషణ్, 113 మందికి పద్మశ్రీ అవార్డులు బహుకరించనుంది. పద్మశ్రీ వచ్చిన వారిలో 11 మంది తెలుగువారు ఉన్నారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా కేంద్ర ప్రభుత్వం పద్మ పురస్కారాలను 2026 ప్రకటించింది. కళలు, సామాజిక సేవ, ప్రజా సంబంధాలు, శాస్త్ర-సాంకేతికం, వాణిజ్యం- పరిశ్రమలు, వైద్యం, సాహిత్యం-విద్య, క్రీడలు, సివిల్ సర్వీస్ రంగాల నుంచి ఐదుగురికి పద్మ విభూషణ్, 13 మందికి పద్మభూషణ్, 113 మందికి పద్మశ్రీ పురస్కారాలు దక్కాయి. బాలీవుడ్‌కు విశేష సేవలందించిన సినీనటుడు ధర్మేంద్రకు (కళలు) మరణానంతరం పద్మవిభూషణ్ ప్రకటించారు. కె.టి.థామస్ (సామాజికసేవ), ఎన్.రాజమ్ (కళలు), పి.నారాయణన్ (సాహిత్యం) వి.ఎస్.అచ్యుతానందన్ (మరణానంతరం) (సామాజిక సేవ)లకు కూడా పద్మ విభూషణ్ అవార్డులకు దక్కాయి. ప్రఖ్యాత వైద్యులు డాక్టర్ నోరి దత్తాత్రేయుడును పద్మభూషణ్ వరించింది.

--------------------

**పద్మభూషణ్‌లు వీరికే..**

--------------------

- అల్కా యాజ్ఞిక్ (కళలు)- మహారాష్ట్ర
- భగత్‌సింగ్ కోశ్యారీ (ప్రజావ్యవహారాలు)- ఉత్తరాఖండ్
- కల్లిపట్టి రామసామి పళనిస్వామి (వైద్యం)- తమిళనాడు
- మమ్ముట్టి (కళలు)- కేరళ
- నోరీ దత్తాత్రేయుడు (వైద్యం) అమెరికా
- పీయూష్ పాండే (కళలు)- మహారాష్ట్ర
- మెయిలానందన్ (సర్వీస్) - తమిళనాడు
- శతావధాని ఆర్.గణేశ్ (కళలు)- కర్ణాటక
- శిబూసోరెన్ (మరణాంతరం) (ప్రజా వ్యవహారాలు)- ఝార్ఖండ్
- ఉదయ్‌కొటక్ (వాణిజ్యం-పరిశ్రమలు)- మహారాష్ట్ర
- వీకే మల్హోత్రా (మరణాంతరం) (ప్రజావ్యవహారాలు)- ఢిల్లీ



- వెల్లప్పల్లి నటేశన్ (ప్రజావ్యవహారాలు)-కేరళ
- విజయ్ అమృత్లాజ్ (క్రీడలు)- అమెరికా

--------------------

**పద్మశ్రీ వచ్చిన తెలుగువారు**

--------------------

చంద్రమౌళి గద్దమనుగు (తెలంగాణ)
దీపికారెడ్డి (తెలంగాణ)
గద్దె బాబు రాజేంద్రప్రసాద్ (ఆంధ్రప్రదేశ్)
గరిమెళ్ల బాలకృష్ణ ప్రసాద్ (ఆంధ్రప్రదేశ్)
గూడూరు వెంకట్‌రావు (తెలంగాణ)
కృష్ణమూర్తి బాలసుబ్రమణియన్ (తెలంగాణ)
కుమారస్వామి తంగరాజ్ (తెలంగాణ)
మాగంటి మురళీమోహన్ (ఆంధ్రప్రదేశ్)
పాల్కొండ విజయ్ ఆనంద్‌రెడ్డి (తెలంగాణ)
రామారెడ్డి మామిడి (తెలంగాణ)
వెంపటి కుటుంబ శాస్త్రి (ఆంధ్రప్రదేశ్)

--------------------

**శుభాంశు శుక్లాకు అశోక చక్ర అవార్డు**

న్యూఢిల్లీ: భారతదేశ కీర్తిపతాకను అంతరిక్షంలో రెపరెపలాడించిన ఇస్రో వ్యోమగామి, గ్రూప్ కెప్టెన్ శుభాంశు శుక్లాకు దేశ అత్యున్నత పీస్ టైమ్ గ్యాలెంటరీ అవార్డు 'అశోక చక్ర'ను ప్రకటించారు. దీనికి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదం తెలిపారు. ఈనెల 26న ఢిల్లీలో జరుగనున్న గణతంత్ర వేడుకల్లో ఈ అవార్డును శుక్లాకు ప్రదానం చేయనున్నారు. గత ఏడాది జూన్‌లో జరిగిన 'యాక్సియమ్-4' మిషన్ ద్వారా అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలోకి అడుగుపెట్టిన తొలి భారతీయుడుగా 40 ఏళ్ల శుభాంశు శుక్లా రికార్డు నెలకొల్పారు. ఖగోళంలో జీరో గ్రావిటీ పరిస్థితుల్లో మానవ కండరాలకు కలిగే నష్టం, మానవ జీర్ణ వ్యవస్థ ఎలా పనిచేస్తుందనే అంశాలపై ఒక వీడియోను చిత్రీకరించడం, అంతరిక్షంలో మానవ వ్యోమగాముల పరిస్థితిపై అధ్యయనం వంటివి చేశారు.

**ముగ్గురికి 'కీర్తి చక్ర'**

అశోక చక్రతో పాటు 3 కీర్తి చక్ర అవార్డులు, 13 మందికి శౌర్య చక్ర, ఒకరికి బార్ టు సేన పతకం, 44 మందికి సేన, ఆరుగురికి నౌ సేన, ఇద్దరికి వాయిసేన పతకాలకు రాష్ట్రపతి ఆమోదం తెలిపారు. మేజర్ ఆర్ష్‌దీప్ సింగ్, నాయబ్ సుబేదార్ డోలేశ్వర్ సుబ్బా, గ్రూప్ కెప్టెన్ ప్రసాంత్ బాలకృష్ణన్ నాయర్‌లకు 'కీర్తి చక్ర' పురస్కారాలు లభించాయి.

**982 మంది పోలీసులకు అవార్డులు**

ఢిల్లీ: రిపబ్లిక్ డే సందర్భంగా 982 మంది పోలీసులకు కేంద్ర ప్రభుత్వం అవార్డులు ప్రకటించింది. పోలీసులు, ఫైర్ సిబ్బంది, హోంగార్డులు గ్యాలెంటరీ, సర్వీస్ మెడల్స్ పొందారు. అలానే రాష్ట్రపతి అవార్డులకు ఆరుగురు సీబీఐ అధికారులు ఎంపికయ్యారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా 25 మందికి పోలీస్ మెడల్స్ అందుకోనున్నారు. హెడ్ కానిస్టేబుల్ మర్రి వెంకట్‌రెడ్డి(తెలంగాణ) గ్యాలెంటరీ అవార్డుకు ఎంపికయ్యారు. అలానే ఏఎస్పీ ఆర్.ఎం.కె.తిరుమలాచారి(ఏపీ)కి ప్రెసిడెంట్ మెడల్, అదనపు ఎస్పీ జి.ఎస్.ప్రకాష్‌రావు (తెలంగాణ) ప్రెసిడెంట్ మెడల్ పొందారు. తెలంగాణ నుంచి ఎస్ఐ దామోదర్‌రెడ్డికి ప్రెసిడెంట్ మెడల్ (పీఎస్ఎం) దక్కింది. అలానే మెడల్ ఫర్ మెరిటోరియస్ విభాగంలో 12 మంది ఎంపికయ్యారు. ఐజీ సుమతికి మెడల్ ఫర్ మెరిటోరియస్ సర్వీస్ అవార్డు లభించింది. ఎంఎస్ఎం ఫైర్ విభాగంలో ముగ్గురికి అవార్డులు దక్కాయి. ఎంఎస్ఎం హోంగార్డు, సివిల్ డిఫెన్స్ విభాగంలో ముగ్గురు, ఎంఎస్ఎం కరెక్షనల్ సర్వీస్ విభాగం ఇద్దరు అవార్డులకు ఎంపికయ్యారు. ఇక ఆంధ్రప్రదేశ్ నుంచి ఎంఎస్ఎం కరెక్షనల్ సర్వీస్ విభాగంలో ముగ్గురు, మెడల్ ఫర్ మెరిటోరియస్ విభాగంలో 15 మంది అవార్డు అందుకోనున్నారు.

# హెచ్-1బీ వీసాదారులకు మరో షాక్!




వీసా స్టాంపింగ్ ఇంటర్వ్యూల కోసం వేచి చూస్తున్న హెచ్-1బీ వీసాదారుల నెత్తిన మరో పిడుగు పడింది. ఈ ఏడాదికి సంబంధించి ఇంటర్వ్యూ స్లాట్స్ వచ్చే ఏడాదికి వాయిదాపడ్డట్టు అంతర్జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి. వీసా బ్యాక్‌లాగ్స్ పెరిగిన నేపథ్యంలో ఇంటర్వ్యూ స్లాట్స్ వచ్చే ఏడాదికి మారినట్టు సమాచారం. ఇప్పటికే వీసా స్టాంపింగ్ కోసం భారత్‌కు వచ్చిన అనేక మంది హెచ్-1బీ వీసాదారులకు ఈ వార్తలు అశనిపాతంగా మారాయి. అనేక మంది తాము ఏం చేయాలో పాలుపోని స్థితిలో కూరుకుపో యారు. గతేడాది డిసెంబర్‌లో జరగాల్సిన వీసా స్టాంపింగ్ ఇంటర్వ్యూలు మొదట ఈ ఏడాది మార్చ్‌కు వాయిదాపడ్డాయి. అనంతరం.. ఈ ఏడాది అక్టోబర్‌లో ఇంటర్వ్యూలు జరుగు తాయన్న వార్తలు వెలువడ్డాయి. ప్రస్తుతం ఇంటర్వ్యూలు ఏకంగా వచ్చే ఏడాదికి వాయిదా పడ్డాయన్న వార్త మరింత కలకలం రేపుతోంది. ఈ పరిణామాలపై అమెరికాలో వలసల వ్యవహారాల నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గత 50 రోజుల్లో భారత్‌లో ఒక్క వీసా స్లాట్ కూడా అందుబాటులోకి

## ఇక ఇంటర్వ్యూలు వచ్చే ఏడాదే..

వచ్చినట్టు తమ దృష్టికి రాలేదని వ్యాఖ్యానించారు. అమెరికాలో ఉంటున్న వారు భారత్?కు తిరిగెళ్లొద్దని సూచించారు. 'వీసా జారీని వారు తాత్సారం చేస్తున్నారు. కుదిరితే ఏకంగా వీసా దరఖాస్తులను తిరస్కరిస్తున్నారు. ఇది బైడెన్ జమానా కాదు. ఇది మరో ప్రపంచం. వీసాలు ఇవ్వాలన్న ఉద్దేశం అమెరికా ప్రభుత్వానికి లేనేలేదు' అని ఒక ఇమిగ్రేషన్ లాయర్ హెచ్చరించారు. 2027 వరకూ రెగ్యులర్ ఎంప్లాయింట్‌మెంట్సే లేవని మరో ఇమిగ్రేషన్ లాయర్ పేర్కొన్నారు. ఈ ఏడాది జనవరి, ఫిబ్రవరిల్లో ఇంటర్వ్యూ స్లాట్స్ పొందిన వారికి వచ్చే ఏడాదిలో కొత్త స్లాట్స్‌ను కేటాయించారని చెప్పారు. ఢిల్లీ, ముంబై, చెన్నై, హైదరాబాద్, కోల్‌కతాలోని అమెరికన్ కాన్సులేట్స్‌లో రెగ్యులర్ ఇంటర్వ్యూ స్లాట్స్ లేకపోవడంతో అధికారులు అపాయింట్‌మెంట్స్‌ను వచ్చే ఏడాదికి మర్చారని చెప్పారు. వీసా లబ్ధిదారుల సోషల్ మీడియా అకౌంట్స్ పరిశీలనను అమెరికా ప్రభుత్వం తప్పనిసరి చేయడంతో దరఖాస్తులు పేరుకుపోయి బ్యాక్‌లాగ్స్‌కు దారి తీసినట్టు తెలుస్తోంది. సోషల్ మీడియా స్క్రీనింగ్?కు ఎక్కువ సమయం పడుతుండటంతో రోజువారి ఇంటర్వ్యూల సంఖ్య భారీగా తగ్గిపోయింది.

# అమెరికా ఇమిగ్రేషన్ అధికారుల కాల్పుల్లో పౌరుడి మృతి



అమెరికా ఇమిగ్రేషన్ అధికారుల కాల్పుల్లో ఓ వ్యక్తి మరణించడం ప్రస్తుతం కలకలం రేపుతోంది. అక్రమ వలస దారుల ఏరివేత పేరిట అమెరికా ప్రభుత్వం తీసుకుంటున్న చర్య లు హింసాత్మకంగా మారుతున్నాయి. ప్రభుత్వ చర్యలకు వ్యతిరేకంగా జరుగు తున్న నిరసనల్లో జనవరి 24న ఈ ఘటన చోటుచేసుకుంది. అమెరికా పౌరుడు ఎలెక్స్ జెఫ్రీ ప్రిట్టీ పోలీసు కాల్పుల్లో మరణించాడు. ప్రిట్టీ వద్ద నుంచి తుపాకీ తీసుకునే క్రమంలో స్వీయ రక్షణ కోసం కాల్పులు జరపాల్సి వచ్చిందని డిపార్ట్ మెంట్ ఆఫ్ హోమ్‌లాండ్ సెక్యూరిటీ చెబుతోంది. అయితే, బాధితుడి కుటుంబసభ్యులు మాత్రం ఈ వాదనను ఖండిస్తున్నా రు. ఘటన సమయంలో ప్రిట్టీ వద్ద ఎలాంటి ఆయుధం లేదని, నిరసనల్లో పాల్గొంటున్న ఓ మహిళను ప్రిట్టీ కాపాడే ప్రయ త్నంలో ఉండగా పోలీసులు కాల్పులు జరిపారని వాదిస్తున్నారు. ఈ ఘటనకు సంబంధించి అనేక వీడియోలు ప్రస్తుతం నెట్టింట వైరల్‌గా మారాయి. ఇమిగ్రేషన్ అధికారులు ప్రిట్టీని నేలపై అదిమిపెట్టగా అక్కడే ఉన్న ఓ మహిళ తీవ్ర ఆందోళన వ్యక్తం చేయడం ఓ వీడియోలో కనిపించింది. పరిస్థితి చేయిజారు తున్నదని గమనించిన మహిళ కంగారు పడిపోతూ అధికారులు హెచ్చరించింది. 'మీరేం చేస్తున్నారో అర్థమవుతోందా..' అని తను అరుస్తుండగానే కాల్పుల శబ్దం వినిపించినట్టు ఆమె చెప్పుకొచ్చారు. ఎవరైనా వెంటనే అంబులెన్స్‌ను పిలవండి.. దేవుడా ఎంత పని జరిగింది' అని ఆమె అనడం కూడా వీడి యోలో రికార్డు అయింది. ప్రిట్టీ చేతిలో ఒక ఫోన్ మాత్రమే ఉన్నట్టు మరో వీడియోలో కనిపించింది. నిరసనతెలుపుతున్న ఓ మహిళను పోలీసులు నేలపై అదిపెట్టి కదలకుండా చేసినప్పుడు ఆమెకు సాయంగా ప్రిట్టీ వెళ్లాడు. ఈ క్రమంలో అధికారులు కాల్పులు జరపడంతో అతడు కన్నుమూశాడు. ఈ ఘటనపై మిన్నెసోటా రాష్ట్ర గవర్నర్ టిమ్ వాల్జ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వలసల కట్టడి చర్యలను వెంటనే నిలిపివేయాలని అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు విజ్ఞప్తి చేశారు. 'సరైన శిక్షణ లేని వేల మంది కేంద్ర అధికారులు రాష్ట్రానికి వచ్చారు. వారందరినీ అమెరికా ఫెడరల్ ప్రభుత్వం వెంటనే వెనక్కు పిలిపించాలి' అని ఎక్స్ వేదికగా డిమాండ్ చేశారు.

# కెనడాలో భారత సంతతి హత్య వెనుక గ్యాంగ్‌వార్?

ఇటీవల కెనడాలో భారత సంతతి వ్యక్తి హత్యకు గ్యాంగ్ వార్ కారణమైన ఉండొచ్చని స్థానిక పోలీసులు అనుమానిస్తున్నారు. వాంకూవర్‌కు చెందిన భారత సంతతికి యువకుడు దిల్‌రాజ్ సింగ్ గిల్ (22) జనవరి 22న హత్యకు గురయ్యాడు. కెనడా వేలోని 3700 బ్లాక్ వద్ద సాయంత్రం 5.30 ఘటన సమయంలో కాల్పుల కలకలం రేగింది. సమాచారం అందిన వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులకు గిల్ గాయాల పాలై అచేతన స్థితిలో కనిపించాడు. అక్కడికి కొద్ది దూరంలో మంటల్లో కాలిపో తున్న ఓ కారును కూడా పోలీసులు గుర్తించారు. ఈ రెండు ఘటనలకు సంబంధం ఏదైనా ఉందా అనే కోణంలో పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. అయితే, ఈ హత్యకు గ్యాంగ్ వార్ కారణమై ఉంటుందని పోలీసులు ప్రాథమిక అంచనాకు వచ్చారు. మరిన్ని ఆధారాలు సేకరించేందుకు ప్రయత్నిస్తున్నారు. 'పబ్లిక్ ప్లేస్‌లో కాల్పులు చోటుచేసుకోవడం ఆందోళనకం. పోలీసులతో పాటు స్థానికులకు ఆందోళన కలిగిస్తోంది. అసలేం జరిగిందో తెలిసిన వారు ముందుకొస్తే దర్యాప్తు త్వరిత గతిన పూర్తవుతుంది' అని స్థానిక అధికారులు తెలిపారు. స్థానిక మీడియా కథనాల ప్రకారం, బీకే గ్యాంగ్‌కు, యూఎన్ గ్యాంగ్‌కు మధ్య వైరం కొనసాగుతోంది. ఈ క్రమంలో బీకే గ్యాంగ్‌కు చెందిన నవ్‌ప్రీత్ సింగ్ ధలీవాల్ గత నెలలో హత్యకు గురయ్యాడు. తాజాగా యూఎన్ గ్యాంగ్‌తో సంబంధాలున్నట్టు ఆరోపణలు ఎదుర్కొంటు న్న గిల్ హత్యకు గురయ్యాడు. గిల్‌కు నేర చరిత్ర ఉన్నట్టు కూడా స్థానిక మీడియాలో కథనాలు వెలువడ్డాయి. 2016 నాటి పలు కేసులతో పాటు 2021 నాటి డ్రగ్స్ సంబంధిత కేసులో గిల్ దోషిగా తేలాడు.

# బంగ్లాదేశ్‌లో హిందూ యువకుడి సజీవ దహనం

బంగ్లాదేశ్‌లో మరో దారుణ సంఘటన చోటు చేసుకుంది. ఓ గ్యారేజ్‌లో నిద్రిస్తున్న హిందూ యువకుడిని సజీవ దహనం చేశారు. ఈ ఘటన నార్సింగ్డి ప్రాంతంలో జరిగింది. శుక్రవారం రాత్రి ఓ గ్యారేజ్‌పై అల్లరి మూకలు దాడి చేశారు. షట్టర్ మూసి వేసి పెట్రోల్ పోసి నిప్పంటించారు. ఆ సమయంలో గ్యారేజ్‌లో నిద్రిస్తున్న చంచల్ భౌమిక్(23) అనే యువకుడు సజీవ దహనం అయ్యాడు. చంచల్ చనిపోయాడని నిర్ధారించుకున్న తర్వాత అల్లరి మూక అక్కడ నుంచి వెళ్లిపోయినట్లు ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. మృతుడికి తల్లి, ఇద్దరు సోదరులు ఉన్నట్లు సమాచారం. వీరిలో ఒకరు దివ్యాంగుడు. చంచల్ తండ్రి చాలా కాలం క్రితం చనిపో యారు. ప్రస్తుతం చంచల్ సంపాదనపైనే కుటుంబం మొత్తం ఆధారపడి ఉంది. అల్లరిమూక పథకం ప్రకారమే చంచల్‌ను బంధించి హత్య చేశారని గ్యారేజ్ యజమాని తెలిపాడు. సంపా దించే పెద్ద దిక్కును కోల్పోయామంటూ కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరవుతున్నారు. ఈ ఘటనపై బంగ్లాలోని హిందూ సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి.



### ట్రంప్ హెచ్చరికల నేపథ్యంలో..

# భూగర్భ బంకర్‌లోకి ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేనీ



ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీ దుర్భేధ్యమైన భూగర్భ బంకర్‌లోకి వెళ్లిపోయినట్టు తెలుస్తోంది. తన భద్రతా అధి కారులు, సైనిక అధికారుల నుంచి వచ్చిన సూచనలు, సలహాల మేరకు ఆయన ఈ పని చేసినట్టు అంతర్జాతీయ మీడియా కథనాలు వస్తున్నాయి. ఇరాన్ దేశం మీద అమెరికా దాడి చేసే ప్రమాదం పెరిగిందనే హెచ్చరికలు వచ్చిన నేపథ్యంలో అయతుల్లా అలీ ఖమేనీ టెహ్రాన్‌లోని భూగర్భ బంకర్‌కు (ఫోర్టిఫైడ్ అండర్ (గ్రౌండ్ షెల్టర్) మారారని ఇరాన్ ఇంటర్నేషనల్ మీడియా రిపోర్ట్ చేసింది. ఈ బంకర్‌లో టన్నెల్స్ సిరీస్ ఉన్నట్లు తెలు స్తోంది. దీన్ని టెహ్రాన్‌లోని పలు సొరంగాలకు అనుసంధానం చేసినట్లు సమాచారం. ఈ క్రమంలోనే సుప్రీం లీడర్ తన కార్యాలయ బాధ్యతలను తన మూడో కుమారుడు మసూద్ ఖమేనీకి అప్పగిం చినట్లుగా మీడియా కథనాలు వెల్లడిస్తున్నాయి. అత్యవసర పరిస్థితుల్లో కార్యనిర్వాహక వర్గంతో సమన్వయ పనులు కూడా ఆయనే చూడనున్నట్లు తెలిపాయి. అయితే, ఈ వార్తలపై ఇరాన్ అధికారుల నుంచి ఎలాంటి ప్రకటన లేదు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ గురువారం చేసిన ప్రకటన తర్వాత ఇరాన్ అప్రమత్తమైనట్టు తెలుస్తోంది. సదరు ప్రకటనలో 'అమెరికన్ షిప్స్ ఇరాన్ సమీప జలాల వైపు వెళ్తున్నాయి, వాటిని ఉపయోగించా ల్సిన అవసరం రాకూడదని ఆశిస్తున్నాను' అని ట్రంప్ చెప్పారు. ఈ ప్రకటన మీద ఇరాన్ నేతలు, అధికారులు మండిపడ్డారు. ఖమేనీపై దాడి జరిగితే జిహాద్ ప్రకటిస్తామని హెచ్చరించారు.

### పావు గంటే టైమిచ్చారు..

# లేకపోతే చంపేస్తామన్నారు

### వెనెజువెలా అధ్యక్షురాలు డెల్సీ



మదురో అరెస్టుకు ముందు నుంచే వెనెజువెలా నేత, ప్రస్తుత ఆపద్ధర్మ అధ్యక్షురాలు డెల్సీ రోడ్రీగెజ్ అమెరికా అధికారులతో టచ్‌లో ఉన్నారన్న వార్త ఆ దేశంలో కలకలం రేపుతోంది. అయితే, మదురో అరెస్టు తరువాత కేబినెట్ సభ్యులను చంపేస్తామని అమెరికా దళాలు హెచ్చరించారని డెల్సీ రోడ్రీగెజ్ చెబుతున్నట్టున్న ఓ ఆడియో లీక్ ప్రస్తుతం వెనెజువెలాలో మరింత కలకలం రేపుతోంది. మదురో మద్దతుదారులతో ఇటీవలి సమా వేశంలో డెల్సీ పలు కీలక వ్యాఖ్యలు చేసినట్టు ఉన్న ఆడియో ప్రస్తుతం వైరల్ అవుతోంది. మదురో కిడ్నాప్ అయిన మరుక్షణం నుంచే తమపై అమెరికా దళాలు బెదిరింపులకు దిగాయని డెల్సీ ఆ సమావేశంలో పేర్కొన్నారట. 'డయోస్డాడో కబెల్లోకు (వెనెజువెలా అంతర్గత వ్యవహారాల మంత్రి), జార్జ్ రోడ్రీగెజ్‌కు (డెల్సీ సోదరుడు), అమెరికా దళాలు కేవలం 15 నిమిషాలు టైమిచ్చాయి. అమెరికాకు మద్దతివ్వాలని ఒత్తిడి చేశాయి. లేకపోతే చంపేస్తామని అమెరికా సైనికులు అన్నారు' అని డెల్సీ అన్నారట. అంతేకాకుండా మదురో, ఆయన భార్యను చంపేశామని కూడా అమెరికా దళాలు చెప్పాయని ఆమె పేర్కొన్నారు. తమకు కూడా అదే గతి పడుతుందని బెదిరించారని అన్నారు. ప్రస్తుత కఠిన పరిస్థితుల నుంచి గట్టెక్కేందుకు వ్యూహాత్మక సహనం కనబర చాలని కూడా ఆ సమావేశంలో మదురో మద్దతుదారులను కోరా రు. డెల్సీ వాదనను వెనెజువెలా కమ్యూనికేషన్స్ శాఖ మంత్రి సమర్థించారు. డెల్సీపై వస్తున్న వదంతులకు స్వస్తి పలకాలని కూడా సూచించారు. మదురోను వెనక్కు తెచ్చుకునేందుకు తమకు న్న ఒకే ఒక ఆశాకిరణం డెల్సీ అని కూడా కామెంట్ చేశారు. మదురో అరెస్టుకు ముందే డెల్సీ అమెరికాతో అధికార మార్పిడిపై రహస్య ఒప్పందం కుదుర్చుకున్నారన్న వార్తల నడుమ ఈ పరిణామానికి అమిత ప్రాధాన్యం ఏర్పడింది.








# న్యూజిలాండ్‌తో టీ20..భారత్ ఘన విజయం

నాగుర్: న్యూజిలాండ్‌తో జరిగిన తొలి టీ20 మ్యాచ్‌లో భారత్ 48 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన టీమ్ ఇండియా 7 వికెట్ల నష్టానికి 238 పరుగులు చేసింది. లక్ష్యఛేదనలో న్యూజిలాండ్ 190/7కి పరిమితమైంది. గ్లెన్ ఫిలిప్స్ (78; 40 బంతుల్లో 4 ఫోర్లు, 6 సిక్సులు) రాణించగా.. మార్క్ చాప్మన్ (39), టిమ్ రాబిన్సన్ (21) డారెల్ మిచెల్ (28), శాంట్నర్ (20) రన్స్ చేశారు. భారత బౌలర్లలో వరుణ్ చక్రవర్తి 2, శివమ్ దూబె 2, అర్షదీప్ సింగ్, హార్దిక్ పాండ్య, అక్షర్ పటేల్ తలో వికెట్ తీశారు. ఈ విజయంతో ఐదు మ్యాచ్ల సిరీస్‌లో భారత్ 1-0తో ఆధిక్యంలో నిలిచింది. రెండో టీ20 శుక్రవారం (జనవరి 23) రాయపూర్‌లో జరగనుంది. భారత బ్యాటర్లలో ఓపెనర్ అభిషేక్ శర్మ (84; 35 బంతుల్లో 5 ఫోర్లు, 8 సిక్సులు) మెరుపు ఇన్నింగ్స్‌తో అలరించాడు. చివర్లో రింకు సింగ్ (44; 20 బంతుల్లో 4 ఫోర్లు, 3 సిక్సులు) మెరుపులు మెరిపించాడు. సూర్యకుమార్ యాదవ్ (32), హార్దిక్ పాండ్య (25) పరుగులు చేశారు. సంజు శాంసన్ (10), ఇషాన్ కిషన్ (8), శివమ్ దూబె (9) నిరాశపర్చారు. సూర్యతో కలిసి అభిషేక్ మూడో వికెట్లు 99 పరుగుల భాగస్వామ్యం (47 బంతుల్లో) నెలకొల్పాడు. కివీస్ బౌలర్లలో జాకబ్ డఫీ 2, కైల్ జేమీసన్ 2, క్రిస్టియన్ క్లార్క్, ఇష్ సోధి, మిచెల్ శాంట్నర్ ఒక్కో వికెట్ సాధించారు. ఈ మ్యాచ్‌లో ఇరు జట్లు కలిపి 428 పరుగులు చేశాయి. భారత్, న్యూజిలాండ్ మధ్య జరిగిన టీ20ల్లో ఇదే అత్యధికం.

## అదరగొట్టిన అభిషేక్ శర్మ

టీ20ల్లో 5,000 పరుగుల మార్కు అందుకున్నాడు. దీంతో రస్సెల్ (2942)ను అధిగమించి అతి తక్కువ బంతుల్లో (2898) ఈ ఘనత సాధించిన బ్యాటర్‌గా అభిషేక్ రికార్డు సృష్టించాడు.




### ఐసీసీ వన్డే ర్యాంకింగ్స్..

# అగ్రస్థానంలో డారిల్ మిచెల్

### రెండో స్థానంలో విరాట్ కోహ్లీ

న్యూజిలాండ్ స్టార్ బ్యాటర్ డారిల్ మిచెల్ వన్డే క్రికెట్‌లో అగ్రస్థానాన్ని కైవసం చేసుకున్నాడు. తాజా ఐసీసీ వన్డే ర్యాంకింగ్స్ లో విరాట్ కోహ్లీని వెనక్కి నెట్టి నంబర్ వన్ బ్యాటర్‌గా నిలిచాడు. భారత్‌తో జరిగిన మూడు వన్డేల సిరీస్‌లో మిచెల్ చివరి రెండు మ్యాచ్‌ల్లో వరుస సెంచరీలు బాదిన విషయం తెలిసిందే. దీంతో ఐసీసీ వన్డే ర్యాంకింగ్స్‌లో అగ్రస్థానానికి ఎగబాకాడు. భారత్‌తో మూడు వన్డేల సిరీస్‌లో మిచెల్ మొత్తం 352 పరుగులు సాధించాడు. ప్రస్తుతం అతడి ఖాతాలో 845 ఐసీసీ రేటింగ్ పాయింట్లు ఉన్నాయి. టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ 795 రేటింగ్ పాయింట్లతో రెండో స్థానంలో కొనసాగుతున్నాడు. చివరి వన్డేలో కోహ్లీ అద్భుతమైన శతకం (124) చేసినప్పటికీ, సిరీస్ మొత్తంలో మిచెల్ ప్రదర్శన అతడిని మించి ఉండటంతో అగ్రస్థానం దక్కింది. ఇదిలా ఉండగా, సిరీస్ ప్రారంభంలో నంబర్ వన్‌గా ఉన్న టీమిండియా స్టార్ బ్యాటర్ రోహిత్ శర్మ వరుసగా మూడు మ్యాచుల్లో విఫలమవడం తో నాలుగో స్థానానికి పడిపోయాడు. అతడి ఖాతాలో ప్రస్తుతం 757 రేటింగ్ పాయింట్లు ఉన్నాయి. ఆఫ్ఘనిస్తాన్ బ్యాటర్ ఇబ్రహీం జద్రాన్ ఇటీవల వన్డేలు ఆడకపోయినా ఒక స్థానం ఎగబాకి మూడో స్థానానికి చేరుకున్నాడు.

**టాప్ 10లో కేఎల్ రాహుల్..**

న్యూజిలాండ్‌తో జరిగిన రెండో వన్డేలో శతకం సాధించిన కేఎల్ రాహుల్.. ఐసీసీ వన్డే ర్యాంకింగ్స్‌లో టాప్ 10లోకి దూసుకొచ్చాడు. ప్రస్తుతం అతడికి 670 రేటింగ్ పాయింట్లు




ఉన్నాయి. భారత కెప్టెన్ శుభ్‌మన్ గిల్ రెండో వన్డేలో అర్ధశతకం చేయడంతో తన ఐదో స్థానాన్ని నిలబెట్టుకున్నాడు. ఈ జాబితాలో టాప్ 10లో టీమిండియా ప్లేయర్లే నలుగురు ఉండటం విశేషం.

## మలాయ్‌చుక్ ప్రపంచ రికార్డు

### 51 బంతుల్లో సెంచరీ..జపాన్‌పై ఆసీస్ గెలుపు

### అండర్ 19 వన్డే ప్రపంచకప్‌లో శుభారంభం

విండ్‌హోక్ (నమీబియా): ఆస్ట్రేలియాకు చెందిన విల్ మలాయ్ చుక్ అండర్-19 వన్డే ప్రపంచకప్ చరిత్రలోనే వేగవంతమైన సెంచరీ (51 బంతుల్లో)తో అదరగొట్టాడు. దీంతో మంగళవారం జరిగిన మ్యాచ్‌లో ఆసీస్ 8 వికెట్లతో జపాన్‌ను ఓడించి సూపర్ సిక్స్‌కు చేరింది. 202 పరుగుల లక్ష్య ఛేదనలో మలాయ్ చుక్ (55 బంతుల్లో 12 ఫోర్లు, 5 సిక్సర్లతో 102) చెలరేగడంతో ఆసీస్ 29.1 ఓవర్లలోనే గెలుపొందింది.



## గిల్ టీ20 కెప్టెన్ అవుతాడు: ఆసీస్ మాజీ కెప్టెన్



భారత క్రికెట్‌లో అత్యంత ప్రతిభావంతమైన బ్యాటర్లలో ఒకడిగా గుర్తింపు పొందిన శుభ్‌మన్ గిల్‌కు టీ20 వరల్డ్ కప్ 2026 జట్టులో చోటు దక్కకపోవడం తీవ్ర చర్చకు దారి తీసింది. ఫిబ్రవరి 7 నుంచి ప్రారంభమయ్యే ఈ మెగా టోర్నీ కోసం బీసీసీఐ ప్రకటించిన జట్టులో గిల్ స్థానం దక్కలేదు. కాగా యువ ప్లేయర్లు ఇషాన్ కిషన్, రింకూ సింగ్‌లకు అవకాశం కల్పించారు. ఈ నిర్ణయంపై అభిమానులు, మాజీ క్రికెటర్లు భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో గిల్ భవిష్యత్తుపై ఆస్ట్రేలియా మాజీ కెప్టెన్ మైకేల్ క్లార్క్ మాట్లాడాడు. గిల్ తిరిగి జట్టులోకి రావడమే కాకుండా, భవిష్యత్తులో భారత టీ20 జట్టుకు నాయకత్వం వహించే అవకాశమూ ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. 'గిల్ ఇంకా పోటీలోనే ఉన్నాడు. జట్టు ఎంపికకు ఒక గడువు ఉండటం వల్లే టీ20 జట్టులో అతడిని తీసు కోలేదు. ప్రస్తుతం గిల్ ఫామ్ లేమితో ఇబ్బంది పడుతున్నాడు. అయితే భారత్‌కు ఓపెనింగ్ బ్యాటర్ల కొరత లేదు. ప్రస్తుతం అతడు కెప్టెన్ కూడా కాదు. అందుకే వరల్డ్ కప్ గెలవాలన్న ఉద్దేశంతోనే సెలెక్టర్లు ఈ నిర్ణయం తీసుకున్నారు. వరల్డ్ కప్ తర్వాత గిల్ జట్టులోకి తిరిగి రావడమే కాదు.. సూర్యకుమార్ యాదవ్ స్థానంలో కెప్టెన్‌గా బాధ్యతలు స్వీకరించినా ఆశ్చర్యపోవాల్సిన అవసరం లేదు. అతడు అద్భుతమైన ఆటగాడు. ప్రస్తుతం ఫామ్‌లో మాత్రమే లేడు. శుభ్‌మన్ గిల్ విషయంలో అతడి భవిష్యత్తుపై ఎలాంటి ఆందోళన అవసరం లేదు. ఈ వరల్డ్ కప్‌ను గెలవడమే భారత్ ప్రస్తుత లక్ష్యం' అని క్లార్క్ స్పష్టం చేశారు. అయితే టీ20 ఫార్మాట్‌కు వైస్ కెప్టెన్‌గా ఉన్న గిల్?.. న్యూజిలాండ్‌తో సిరీస్‌కు కూడా ఎంపిక చేయలేదు. అతడి స్థానంలో స్టార్ ప్లేయర్ అక్షర్ పటేల్‌ను వైస్ కెప్టెన్‌గా నియమించిన విషయం తెలిసిందే. గిల్ మళ్లీ ఫామ్ అందుకుని పరుగులు సాధిస్తే.. సులువుగా టీ20 జట్టులోకి వస్తాడని అభిమానులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

## ఆస్ట్రేలియన్ ఓపెన్ సినర్ శుభారంభం

మెల్‌బోర్న్: పురుషుల డబుల్ డిఫెండింగ్ చాంపియన్ యానిక్ సినర్ (ఇటలీ) ఆస్ట్రేలియన్ ఓపెన్‌లో ముందంజ వేశాడు. అలాగే మహిళల డిఫెండింగ్ చాంప్ మాడిసన్ కీస్ కూడా శుభారంభం చేసింది. మంగళవారం జరిగిన సింగిల్స్ ఆరంభ రౌండ్‌లో సినర్ 6-2, 6-1తో ఆధిక్యంలో ఉన్న దశలో ప్రత్యర్థి హ్యూగో గాస్టన్ (ఫ్రాన్స్) వాకోవర్ ప్రకటించాడు. దీంతో సినర్ రెండో రౌండ్‌లోకి ప్రవేశించాడు. మరోవైపు, తనకిదే చివరి ఆస్ట్రేలియన్ ఓపెన్ అని ప్రకటించిన మోన్‌ఫిల్స్. స్థానిక క్వాలిఫయర్ డేన్ స్వీనీ చేతిలో ఓటమి తప్పలేదు. మిగతా టాప్ ఆటగాళ్లలో 5వ సీడ్ ముసెట్టి, 9వ సీడ్ టేలర్ ఫ్రిట్జ్, 8వ సీడ్ బెన్ షెల్టన్, 15వ సీడ్ ఖచనోవ్ రెండో రౌండ్లోకి ప్రవేశించారు. మహిళల సింగిల్స్ తొలి రౌండ్లో డిఫెండింగ్ చాంప్, 9వ సీడ్ మాడిసన్ కీస్ 7-6 (6), 6-1తో ఉక్రెయిన్‌కు చెందిన ఒలిన్ కోవాపై, 5వ సీడ్ రిబకినా 6-4, 6-3తో జువాన్‌పై, 10వ సీడ్ బెన్‌సిచ్ 6-0, 7-5తో బౌల్టర్‌పై, మాజీ చాంపియన్ నవోమి ఒసాకా 6-3, 3-6, 6-4తో రూజిక్ (క్రొయేషియా)పై, ఓస్టాపెంకో 6-4, 6-4తో స్రామ్‌కోవాపై గెలిచి రెండోరౌండ్ చేరారు. డబుల్స్‌లో నిక్కీకి నిరాశ..: పురుషుల డబుల్స్ బరిలోకి దిగిన భారత ఆటగాడు నిక్కీ పూనాచకు నిరాశే ఎదురైంది. డబుల్స్ తొలి రౌండ్‌లో నిక్కీ/ప్రూచ్యా ఇసారో (థాయ్ లాండ్) జోడీ స్పెయిన్ జంట మార్టినెజ్/మునార్ చేతిలో ఓటమి పాలైంది.

**బసవారెడ్డి బోణీ అదిరింది..**

అమెరికా తరపున ఆడుతున్న తెలుగు సంతతి ఆటగాడు నిశేష్ బసవారెడ్డి ఆస్ట్రేలియన్ ఓపెన్‌లో శుభారంభం చేశాడు. నాలుగు గంటలా 11 నిమిషాల పాటు సాగిన హోరాహోరీ పోరులో క్వా లిఫయర్ బసవారెడ్డి 4-6, 7-6(7), 6-7(3), 6-2, 6-3తో స్థానిక ఆటగాడు, 31 ఏళ్ల క్రిస్ ఓ కానెల్‌పై నెగ్గాడు. బసవారెడ్డి తల్లిదండ్రులు మురళీరెడ్డి, ప్రసన్న అమెరికాలో స్థిరపడ్డారు.

